www.vaarthavedhikasurya.com
RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 256 | శనివారం | 28, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥



## జగన్నాథ రథయాత్ర సంబరం

- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- తీరం వెంట సిసి కెమరాలతో పర్యవేక్షణ

పూరి,జూన్27 (వార్త వేదిక సూర్య): ఒడిశాలోని పూరీలో జగన్నాథ రథయాత్ర అట్టహాసంగా, శోభాయమానంగా ప్రారంభమైంది. ఏటా ఆషాఢ మాసం శుక్ల పక్ష ద్వితీయ తిథి పర్వదినాన జగన్నాథుని రథయాత్రను చేపడతారు. ఈ విశ్వవ్యాప్త భారీ రథయాత్రను వీక్షించేందుకు ఇందులో పాల్గొనేందుకు దేశవిదేశాల నుంచి లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. పూరీనగర వీధులన్నీ జై జగన్నాథ్! అనే భక్తుల నినాదాలతో ప్రతిధ్వనించాయి. భారీ జనసందోహం రాకను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. తీర ప్రాంతం వెంబడి విస్తృత స్థాయిలో బలగాలను మోహరించింది. నగరాన్ని హై-సెక్యూరిటీ జోన్‌గా మార్చారు. ఎఐ ఆధారిత నిఘా, రియల్ టైమ్ టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సుందరరథంపై కొలువుదీరిన జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి దేవి సుభద్రలు గుండిచా ఆలయానికి ఊరేగింపుగా తరలివెళతారు. ఇక్కడ జగన్నాథుడు, బలభద్రుడు, దేవి సుభద్రలు వారం రోజుల పాటు సేదతీరతారు. ఆ తర్వాత బహుదా యాత్ర ద్వారా ప్రధాన ఆలయానికి తిరిగి వస్తారు. కాగా,

మిగతా 2లో..


## 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

- అహ్మదాద్ వేదికగా క్రీడా పోటీల నిర్వహణ
- వివరాలు వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,జూన్27(వార్త వేదిక సూర్య): ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక కానుంది. ఈ క్రీడలకు ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైనట్టు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా ఈ క్రీడలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఈ అవకాశం దక్కడం ప్రతి భారతీయుడికి



మిగతా 2లో..




## టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): తెలంగాణలో సప్లిమెంటరీ పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురుచూస్తున్న పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఉత్తీర్ణతా శాతము 73.35గా నమోదైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలకు మొత్తం 42,834 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా అందులో 38,741 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో 28,415 మంది విద్యార్థుల ఉత్తీర్ణులయ్యారు. బాలురు సాధించిన ఉత్తీర్ణతా శాతము 71.05, బాలికల ఉత్తీర్ణతా శాతము 77.08గా ఉంది. బాలికలు,

మిగతా 2లో..



## ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

- మావోయిస్టుల లేఖపై స్పందించిన సీతక్క

ములుగు,జూన్27(వార్త వేదిక సూర్య): ఆదివాసీల ప ట్ల తన చిత్తశుద్ధిని శంకించాల్సిన పనిలేదని మంత్రి సీతక్క అన్నారు. ఆదివాసీల జోలికి వెళ్లవద్దని అటవీశాఖ అధికారులకు మంత్రి కొండా సురేఖతోపాటు తానూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆదివాసీల వ్యవహారంలో మావోయిస్టులు తనకు సంధించిన లేఖపై తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తానెప్పుడు మరిచి పోలేదన్నారు. శుక్రవారం

మిగతా 2లో..



## హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

- అభివృద్ధికి కేంద్రమంత్రి సహకారం అందించాలి
- ఒకేరోజు కార్యక్రమంలో నలుగురు మంత్రుల హాజరు
- ప్రజాప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని వెల్లడి

సిద్దిపేట,జూన్27(వార్త వేదిక సూర్య): హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని మంత్రి పొన్నం అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. శుక్రవారం హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. 'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడి పండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు.

మిగతా 2లో..

## పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

- పీవీ జయంతి సందర్భంగా స్మరించుకున్న సీఎం రేవంత్



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్క రణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

మిగతా 2లో..



## ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్..!

- అనవసర నేతలను విచారిస్తున్న సిట్
- ఫిర్యాదు చేసిన తనను మాత్రం దూరం పెట్టారు
- దుబ్బాక నుంచే ట్యాప్ అయినట్లు పలుమార్లు ఫిర్యాదు
- మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు వెల్లడి

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని

మిగతా 2లో..




## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

- ఐఏఎంసీకు కేటాయించిన భూమి జీవో రద్దు

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం ప్రకటించింది. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్ ఐఏఎంసీకు చేసిన భూ కేటాయింపులను హైకోర్టు రద్దు చేసింది. ఐఏఎంసీ భూకేటాయింపుతో పాటు, ప్రస్తుత భవనం నిర్వహణ కోసం జారీ చేసిన జీఓలను కూడా హైకోర్టు కొట్టేసింది. హైదరాబాద్ రాయదుర్గంలోని సర్వే నెంబరు 83/1లో 3.5 ఎకరాలకు పైగా భూమిని కేటాయిస్తూ జారీ చేసిన జీఓను హైకోర్టు కొట్టేసింది. ఐఏఎంసీకి భూమిని కేటాయించడాన్ని సవాల్ చేస్తూ రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు

మిగతా 2లో..



## ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

- టూరిజానికే అతిపెద్ద భవిష్యత్
- పర్యాటకంగా ఎపిని అభివృద్ధి చేస్తా
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

విజయవాడ,జూన్27(వార్త వేదిక సూర్య): ప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలన్నదే తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. విజయవాడలో నిర్వహించిన టూరిజం కాన్క్‌లేవ్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఆగస్టు 15లోగా అన్ని సేవలను ఆన్‌లైన్‌లో అందిస్తామని తెలిపారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్న బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని కొనియాడారు. పర్యాటక శాఖకు సలహాదారుగా ఉండాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. విజయవాడలో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ టూరిజం ఆధ్వర్యంలో జరుగుతున్న టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నో అనారోగ్య సమస్యలకు యోగా పరిష్కారమని, యోగా నిత్య జీవితంలో భాగం కావాలన్నారు. ప్రధాని మోడీ యోగాను దేశంలో ప్రమోట్ చేస్తున్నారు. అంతర్జాతీయ యోగా డే ఇంత గ్రాండ్ గా జరుగుతుందని ఎవరూ ఊహించలేదని.. కానీ 3 లక్షలకు పైగా విశాఖపట్నంలో పాల్గొని గిన్నిస్ రికార్డ్

మిగతా 2లో..

## నిన్న జూరాల..నేడు మంజీర

- సర్కార్ అసమర్థతకు నిదర్శనం
- మాజీమంత్రి కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): జంటనగరాలకు మంచినీరు అందించే మంజీరా బ్యారేజీని కూడా ప్రమాదంలో పడేయడం అత్యంత ఆందోళనకరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ సర్కారు చేతకానితనంతో జూరాల ప్రాజెక్టును డేంజర్‌లోకి నెట్టిన సంఘటనకు 24 గంటలు గడవకముందే ఈ ఘటన చోటు చేసుకోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అన్నారు. సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ, పర్యవేక్షణలో సీఎం రేవంత్ ఘోర వైఫల్యం వల్లే వరుసగా నిన్న జూరాల ప్రాజెక్టుకు, నేడు మంజీరా బ్యారేజీకి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం గత మార్చి 22న బ్యారేజీని సందర్శించి సమర్పించిన నివేదికను ప్రభుత్వం నిర్లక్ష్యంగా పక్కనపెట్టడం క్షమించరాని నేరం. మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా చరిత్రలో లేనంత వరద రావడంతో రెండు పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, ఇప్పుడు మంజీరాపై కూడా వరద ఒత్తిడి పెరిగి దిగువ భాగంలో పిల్లర్లకు పగుళ్లు రావడం, ఆప్రాన్ కొట్టుకు పోవడం, స్పెల్ వేలోని భాగాలు కూడా దెబ్బతిన్నట్టు ఎస్డీఎస్ఏ నివేదిక గుర్తించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం మరో దుర్మార్గం అని కేటీఆర్ మండిపడ్డారు. నిన్నటిదాకా ఎన్డీఎస్ఏ నివేదిక చెప్పినా మేడిగడ్డ బ్యారేజీని రిపేర్

మిగతా 2లో..




## పేద విద్యార్థుల ఆకలి మంటలు

- భోజనం పెట్టకుండా గోస పెడుతున్నారు: కెటిఆర్

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణరావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు ప్లేటు భోజనం

మిగతా 2లో..



## విమాన ప్రమాద బాధితులకు సాయం

- ట్రస్ట్‌ను ఏర్పాటు చేసే యోచనలో టాటా

న్యూఢిల్లీ,జూన్27(వార్త వేదిక సూర్య): ఎయిరిండియా విమానం ఏఐ 171 ప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందించేలా ఓ ట్రస్ట్‌ను ఏర్పాటుచేయాలని టాటా సన్స్ బోర్డును అనుమతి కోరింది. గురువారం జరిగిన కీలక సమావేశంలో ఈ ప్రతిపాదన తీసుకొచ్చినందుకు టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ సభ్యులను అభినందించినట్లు ఓ ఆంగ్ల పత్రిక కథనంలో వెల్లడించింది. ఈ సమావేశానికి టాటా ట్రస్ట్ నామినీలు నోయల్ టాటా, వేణు శ్రీనివాసన్, విజయ్‌సింగ్ హాజరయ్యారు. ఈ ట్రస్ట్‌కు రూ.500 కోట్లు కేటాయించేలా అనుమతులు కోరింది. ఈ విమాన దుర్ఘటనను టాటా సంస్థ చాలా సీరియస్‌గా తీసుకొంది. ఎయిరిండియా రోజువారీ కార్యకలాపాల పర్యవేక్షణ బాధ్యతను నేరుగా టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తన చేతుల్లోకి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

# జగన్నాథ రథయాత్ర సంబరం

(మొదటి పేజీ తరువాయి)

ఈ భారీ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ప్రభుత్వ యంత్రాంగం అత్యాధునిక భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసింది. పదివేలకు పైగా సిబ్బందిని తీరం వెంట మోహరించింది. కీలక ప్రాంతాలలో 275 కంటే ఎక్కువ ఎఐ ఆధారిత సిసి కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. భారీ జనసందోహం పాల్గొంటున్నందున్నఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడానికి ఒడిశా పోలీసులు ఎనిమిది కంపెనీల కేంద్ర సాయుధ పోలీసు దళాలతో సహా సుమారు 10,000 మంది సిబ్బందిని మోహరించారు. నేషనల్ సెక్యూరిటీ గార్డ్ స్నిప్పర్ల సాయంతో గ్రాండ్ రోడ్డు వెంబడి రక్షణ బాధ్యతలను చేపట్టారు. తీరప్రాంత భద్రతను కోస్ట్ గార్డ్, భారత నావికాదళం నిర్వహిస్తున్నాయి. భద్రతా కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పూరీలో తొలిసారిగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఒడిశా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వైబి ఖురానియా మాట్లాడుతూ, రియల్ టైమ్ పర్యవేక్షణ కోసం పట్టణం అంతటా, కోణార్క్‌కు వెళ్లే మార్గాల్లో 275 కి పైగా ఎఐ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు డ్రోన్లు, బాంబు స్క్వాడ్లు, యాంటీ-సాబోటేజ్ బృందాలు, డాగ్ స్క్వాడ్లు, మెరైన్ పోలీసులు కూడా విస్తృతమైన ఏర్పాట్లలో భాగమయ్యారు. ఉరుములు, ఈదురుగాలులు వీచే అవకాశమున్నందున, భారత వాతావరణ శాఖ పూరీతో సహా అనేక జిల్లాల్లో భక్తులు జాగ్రత్తగా ఉండాలని సూచించింది. కాగా, రథయాత్రకు ఒక రోజు ముందు వేలాది మంది భక్తులు 'నవయవ్వన దర్శనం' లో పాల్గొన్నారు. దేవతల కళ్లకు రంగులు వేసే 'నేత్రోత్సవం' వీక్షించగలిగారు. రహస్య మందిరంలో15 రోజుల పాటు దేవతలను ఉంచాక ఆచారం ప్రకారం జూన్ 11న భక్తులకు ఈ దర్శనం చేసుకునే అవకాశం లభించింది.

# ఫోన్ ట్యాపింగ్‌లో డైలీ సీరియల్..!

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిదగుడ్డు తప్ప చర్యలు ఉండ వని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నిం చారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు.



ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతా ధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించు కోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళ్ళు లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# 2029 పోలీస్ క్రీడల ఆతిథ్య దేశంగా భారత్

(మొదటి పేజీ తరువాయి)

గర్వకారణమని పేర్కొన్నారు. 'పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకొంది. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించింది. 1985 నుంచి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ఈ పోటీలు జరిగాయి. అమెరికా 8, కెనడా 5, యూరప్ 4, బ్రిటన్ 2, చైనా ఒకసారి ఈ క్రీడలు నిర్వహించాయి. 2007 నుంచి 2023 వరకు భారత పోలీసు సిబ్బంది 1400 పతకాలు గెలుచుకున్నారు' అని అమిత్ షా వివరించారు. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా వివరాలు వెల్లడించారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.

# టెన్త్ అడ్వాన్స్‌డు సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

బాలుర కంటే 6.03 అధికంగా ఉత్తీర్ణత సాధించారు. రాష్ట్రంలో జనగామ జిల్లా అన్ని జిల్లాల కంటే 100 శాతము ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. సంగారెడ్డి జిల్లా అన్ని జిల్లాల కంటే అతి తక్కువ ఉత్తీర్ణత శాతము అనగా 55.90 సాధించి చివరి స్థానములో ఉంది. ఫలితాల కోసం ఈ లింక్ పై క్లిక్ చేయండి.

# ఆదివాసీల సంక్షేమంలో రాజీలేదు

(మొదటి పేజీ తరువాయి)

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగులో మంత్రి సీతక్క విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో 49ను తాను వ్యతిరేకించానని గుర్తు చేశారు. మంత్రిగా ఉండి తమ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలతో సమావేశం పెట్టానని వివరించారు. ఆ క్రమంలో కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అటవీశాఖ అధికారులు తప్పా.. ఎవరూ ఆదివాసీల జోలికి వెళ్లడం లేదని మంత్రి సీతక్క వివరణ ఇచ్చారు. అయితే ఎవరు మాట్లాడినా నిజాలు మాట్లాడాలంటూ మావోయిస్టులకు ఆమె పరోక్షంగా సూచించారు. ఆదివాసీల వ్యవహారంపై శుక్రవారం ఉదయం మంత్రి సీతక్కకు మావోయిస్టులు లేఖ రాశారు. ఈ లేఖలో వారు ఏమన్నారంటే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా పని చేస్తున్న మాజీ మావోయిస్టు సీతక్క.. ఆదివాసీల హక్కుల గురించి కనీసం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని స్పష్టం చేశారు. జీవో నెంబర్ 49తో కుమురం భీమ్ జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. జీవో 49 కారణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగవుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు దోచిపె÷-టటెందుకే జీవో నెం. 49 తీసుకువచ్చారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా, ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి వివరణ ఇచ్చారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు


(మొదటి పేజీ తరువాయి)

దాఖలయ్యాయి. న్యాయవాది కె.రఘునాథ్‌రావు, వెంకటరామ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యాలపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ పిటిషన్లపై జనవరిలో వాదనలు ముగిశాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ సంస్థకు భూకేయింపు చేశారని న్యాయవాది రఘునాథ్ రావు కోర్టుకు తెలిపారు. ఐటీ కారిడార్‌లో రూ.350 కోట్ల విలువ చేసే భూమిని సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధంగా కేటాయించారని వాదించారు. అంతర్జాతీయ ఆర్బిట్రేషన్, మీడియేషన్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే పలు అంతర్జాతీయ సంస్థల మధ్య వివాదాల పరిష్కారానికి దోహదపడుతుందని అడ్వకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. వివాదాలు కేవలం న్యాయస్థానాల్లో నే కాకుండా.. బయట కూడా పరిష్కరించుకోవచ్చని న్యాయస్థానాలే చెబుతున్నా యన్నారు. ఐఏఎంసీ వల్ల వివాదాలు పరిష్కారమైతే కోర్టులపై కూడా భారం తగ్గుతుందన్నారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో జనవరిలో తీర్పును రిజర్వు చేసిన హైకోర్టు శుక్రవారం వెలువరించింది.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని పార్లమెంటులో లేవనెత్తుతా

## కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలు కెళ్లాల్సిందే: కొండా

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కెసిఆర్, కెటిఆర్ ఇద్దరూ జైలుకు వెళ్లాల్సిందేనని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ నేరం తక్కువ చేసి చూడరాదన్నారు.



ట్యాపింగ్‌పై ఫిర్యాదు చేసినందుకే తనపై తప్పుడు కేసులు పెట్టారని భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినందుకు మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ జైలుకు వెళ్లాలన్నారు. ఈ కేసు విచారణలో భాగంగా శుక్రవారం ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఆయన్ని అధికారులు ప్రశ్నించారు. వాంగ్మూలం నమోదు చేసుకున్నారు.

అనంతరం విశ్వేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్ నిరూపించేం దుకు అవసరమైతే కేంద్రం సాయం తీసుకోవాలన్నారు. 'ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతాం. మళ్లీ ఫోన్ ట్యాపింగ్ జరగకుండా ఉండాలంటే కేసీఆర్, కేటీఆర్‌కు శిక్షపడాలి. గతంలో నా ఫోన్ చాలాసార్లు ట్యాప్ అయ్యింది. దీనిపై గతం లోనూ నేను ఫిర్యాదు చేశాను' అని విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల వేళ విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు అధికారులు కూడా గుర్తించారు. సీడీఆర్ లిస్టులో ఆయన నంబర్ ఉన్నట్లు సిట్ తెలిపింది.

# పేద విద్యార్థుల ఆకలి మంటలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయా ల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# విమాన ప్రమాద బాధితులకు సాయం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొన్నట్లు వార్తలొస్తున్నాయి. సంస్థకు ఈ దుర్ఘటన పెనుసవాలుగా మారడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వంతో సంబంధాలు, ప్రయాణికుల భద్రతను అంచనా వేయడం, విమానాల నిర్వహణ, సిబ్బంది సంక్షేమం వంటివి ఆయన పరిధిలోకి రానున్నాయి. తమ సంస్థలు కష్టాల్లో ఉన్నప్పుడు ఛైర్మన్లు స్వయంగా రంగంలోకి దిగి వాటిని ఎదుర్కోవడం టాటా గ్రూపులో ఎప్పటినుంచో వస్తున్న సంప్రదాయం. 1989లో టాటాస్టీల్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకొని దాదాపు 50 మంది చనిపోయారు. నాడు జేఆర్‌డీ టాటా స్వయంగా రంగంలోకి దిగి ఈ సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఇక టాటా ఫైనాన్స్ కుంభకోణం, 26/11 తాజ్ హోటల్‌పై ఉగ్రదాడి సందర్భంగా ఆ వ్యవహారాలను నాటి ఛైర్మన్ రతన్ టాటా స్వయంగా పర్యవేక్షించారు. ఎన్.చంద్రశేఖరన్‌కు కూడా టీసీఎస్‌ను సంక్షోభాల నుంచి బయటపడేసిన రికార్డు ఉంది. ఇక తాజ్ హోటల్‌పై ఉగ్రదాడులు జరిగిన వేళ కూడా టాటా గ్రూప్ ఓ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. బాధిత ఉద్యోగుల కుటుంబాలకు దీర్ఘకాలంపాటు ఆర్థిక, నైతిక మద్దతును అందించింది. వాస్తవానికి తొలుత టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్ రెండు వేర్వేరు ట్రస్ట్‌లను ఏర్పాటుచేయాలని భావించింది. వీటిల్లో ఒకటి భారతీయ బాధితుల కుటుంబాలను చూసుకొనేందుకు కాగా.. మరొకటి విదేశీ బాధితుల కుటుంబాల కోసం. తాజాగా ట్రస్ట్‌కు కేటాయించే సొమ్ముతో 271 బాధిత కుటుంబాలకు పరిహారం చెల్లించడం, క్షతగాత్రుల వైద్య ఖర్చులు, మెడికల్ కాలేజీ పునరుద్ధరణ, సమీపంలో విమాన శకలాల కారణంగా దెబ్బతిన్న వాటిని పునరుద్ధరించడం వంటి పనులు చేపట్టనుంది. మిగిలిన మూల నిధిని బాధిత కుటుంబాల దీర్ఘకాలిక అవసరాలు తీర్చడానికి వినియోగించాలని భావిస్తున్నారు. త్వరలోనే ట్రస్ట్‌ను రిజిస్టర్ చేసే అవకాశం ఉంది. ఇదే భారత, విదేశీ బాధితుల కుటుంబాలకు నేరుగా సాయం చేస్తుంది. ఈ కార్యక్రమానికి టాటా మోటార్స్ సీఎఫ్‌వో పీబీ బాలాజీ నేతృత్వం వహించనున్నారు. ఆయనకు నియంత్రణ సంస్థలు, ఫైనాన్షియల్, కార్పొరేట్ గవర్నెన్స్‌లో మంచి అనుభవం ఉంది.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సృష్టించారన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ లో వెల్నెస్‌కి చిరునామా అవుతుంది. అందరికి యోగ అందించాలనే లక్ష్యంగా పని చేస్తున్నాం. రామ్ దేవ్ బాబాను ఏపీకి టూరిజం సలహాదారుగా ఉండాలని కోరుతున్నానని అన్నారు. కమ్యూనిజం.. సోషలిజం.. క్యాప్టిలిజం.. అన్ని ఇజాలు పోయాయని.. టూరిజం ఒక్కటే మిగిలిందని నేను ఎప్పుడో చెప్పాను. నేను గతంలో టెక్నలాజిని ప్రమోట్ చేశాను. గతంలో బిల్ గేట్స్ తో సమావేశం తర్వాత హైదరాబాద్ లో సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాట్సాప్ లో 700 కు పైగా సేవలు అందుబాటులో ఉన్నాయి. టూరిజం ఒక్కటే ఉద్యోగాలు ఇవ్వగలదు. ప్రకృతి ఆహారం, యోగతో సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తిరుపతి, శ్రీశైలం తో పాటు అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయన్నారు. అలాగే కొనసీమ, రాజమండ్రి గోదావరి, మదనపల్లి హార్స్ లీ హిల్స్ వంటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. టూరిజం భవిష్యత్ లో గేమ్ చేంజర్ అన్నారు. టూరిజంలో పెట్టుబడులు జీఎస్టీ మినహాయింపు ఉంటుందన్నారు. మోడల్ టూరిజానికి ఏపీ చిరునామాగా ఉంటుందని, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పై ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో కేవలం 20 వేల హోటల్ రూమ్స్ మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. భవిష్యత్ లో హోటల్ రూమ్స్ 50 వేలకు పెరగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజంలో ప్రపంచం లోనే నెంబర్ 1 అవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఏపీలో నదులు వాటర్ ఫ్రంట్ టూరిజం అభివృద్ధికి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిన్న జూరాల..నేడు మంజీర

(మొదటి పేజీ తరువాయి)

చేయక పోవడం, నేడు ఎన్డీఎస్ఏ నివేదిక అందినప్పటికీ మంజీరా బ్యారేజీ మరమ్మత్తులు చేపట్టకపోవడం.. ఈ కాంగ్రెస్ సర్కారు అలసత్వానికే కాదు.. దుర్మార్గపు వైఖరికి ప్రత్యక్ష నిదర్శనం అని నిప్పులు చెరిగారు కేటీఆర్. రానున్న రోజుల్లో పైనుంచి మంజీరాలో వరద ఉధృతి పెరిగితే మరింత కోతకు గురై చివరికి డ్యామ్‌ను కూడా ప్రమాదంలోకి నెట్టే పరిస్థితి తలెత్తవచ్చని నిపుణులు అంచనా వేస్తున్న క్రమంలో ఇకనైనా ఈ చిల్లర రాజకీయాలు మాని అటు మేడిగడ్డ బ్యారేజీని, ఇటు మంజీరా బ్యారేజీని వెంటనే రిపేర్ చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై, కాంగ్రెస్ సర్కారుపై ఉందని కేటీఆర్ అన్నారు. బ్యారేజీల సామర్థ్యానికి మించిన వరద వచ్చిన సందర్భాల్లో ఆ ఒత్తిడిని తట్టుకోలేకే పిల్లర్లకు పగుళ్లు వచ్చినట్టు ఎన్డీఎస్ఏ గుర్తించింది. సరిగ్గా మేడిగడ్డ వద్ద కూడా ఊహించని వరద పోటెత్తడం వల్ల అక్కడ కూడా ఇదే తరహాలో పగుళ్లు ఏర్పడ్డాయి. కానీ దీన్ని అసెంబ్లీ ఎన్నికల వేళ భూతద్దంలో చూపించి అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ కుమ్మక్కై బీఆర్ఎస్‌పై బురదజల్లాయి. మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పియర్స్‌కు వచ్చిన పగుళ్లపై నానాయాగీ చేసిన కాంగ్రెస్-బీజేపీ నేతలు మంజీరా బ్యారేజీ పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులు, బ్యారేజీల్లో స్వల్ప రిపేర్లు వస్తే, అప్పటికప్పుడు వాటిని మరమ్మత్తు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చారే తప్ప కాళేశ్వరంపై కక్షగట్టినట్టు ఏ ప్రభుత్వాలు గతంలో వ్యవహరించలేదు. పరిపాలన చేతకాక కేవలం రాజకీయ కక్షసాధింపులతో కాలం వెల్లదీస్తున్న ఈ ముఖ్యమంత్రి మంజీరా, మేడిగడ్డ వంటి తాగు సాగునీటి బ్యారేజీలను రిపేర్లు చేయకుండా వదిలేస్తే, సీఎం రేవంత్‌ను, కాంగ్రెస్ సర్కారును చరిత్ర ఎప్పటికీ క్షమించదు అని కేటీఆర్ హెచ్చరించారు. చివరకు జై తెలంగాణ అని కేటీఆర్ నినదించారు.

# హుస్నాబాద్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా 11.50 కోట్లతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ 1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. 'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు..త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్ట్రాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ అక్కడ పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి.

# పివి సంస్కరణలే దేశాన్ని బలోపేతం చేశాయి

(మొదటి పేజీ తరువాయి)

నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవో దయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకం

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే ఈ దుస్థితి

## సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్,జూన్27(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ పనులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగునీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కేసీఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఏపీకి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ధ్వజమెత్తారు. బనకచర్లపై పీపీటీ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు గుప్పించారు. డైవర్షన్ కోసమే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారని మండిపడ్డారు. 2016 ఎజెండా మినిట్స్‌పై రేవంత్ రెడ్డితో చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రా కూర్చుని ప్రణాళికలు సిద్ధం చేసుకుం దామని మాత్రమే కేసీఆర్ అన్నారని.. తెలంగాణకు ఆమోదయోగ్యం లేకుంటే ఒప్పుకునేది లేదని 2016 మీటింగ్‌లో ఆయన చెప్పారని గుర్తుచేశారు. బనకచర్లపై కేంద్ర జలశక్తి మీటింగ్‌లో ప్రభుత్వం తెలంగాణ వాదనను గట్టిగా వినిపించాలని డిమాండ్ చేశారు. విషయం లేకనే.. సీఎం రేవంత్ రెడ్డి బూతులు ఎత్తుకున్నారని వ్యాఖ్యలు చేశారు. బేసిన్‌కు బాసిన్‌కు తేడా తెలియని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ఎంపీల మీటింగ్ ఏర్పాటు చేశారన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బనకచర్ల కార్పొరేషన్ ఏర్పడలేదని, టెండర్లు పిలివలేదని చెప్పుకొచ్చారు. చేతులు కాలినాక.. ఆకులు పట్టుకున్న చందంగా బీజేపీ తీరుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు నష్టం జరగకముందే బనకచర్లను ఆపేలా.. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బనకచర్లపై రైతులతో కలిసి సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు.

మంజీర డ్యాం ఆప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌లో పగులు వచ్చాయి. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయి. ఇవేవి ఎన్డీఎస్ఏకు కనిపించవు, వినిపించవు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్డీఎస్ఏకు లేఖ రాసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదని హరీశ్‌రావు ప్రశ్నించారు.

మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు.. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉంది రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి తెచ్చావు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి! ఇప్పటికైనా కళ్లు తెరువు. తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని నీ రాజకీయ అజెండాలకు బలి చేయకు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టు. తెలంగాణ ప్రజలు నీ రోత మాటలతో పాటు, నీ చేతగాని తనాన్ని గమనిస్తున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









# ఆదర్శ కాలనీలో అంధకారం

### ప్రధాన రహదారిపై వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**మైలర్‌దేవ్‌పల్లి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ఉన్న ఆదర్శ కాలనీలో 60 ఫీట్ల విస్తీర్ణంలో ఉన్న ప్రధాన రహదారిపై వీధి దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో ఈ ప్రాంతం నిండు చీకటిలో కూరుకుపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ రాత్రి 8 గంటల తర్వాత ఈ ప్రాంతం పూర్తిగా చీకటిగా మారిపోతుందని, దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. ఇటీవలే ఈ చీకటిని ఆసరాగా తీసుకొని గుర్తు తెలియని వ్యక్తులు రెండు బైకులు దొంగిలించిన సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. ఈ రహదారిని పక్కనున్న పద్మశాలిపురం, మధుబన్ కాలనీ, శ్రీరామ్ కాలనీల మహిళా కార్మికులు రోజూ వినియోగిస్తున్నారని, చీకట్లో ప్రయాణించడం భయంకరంగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణం స్పందించి వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు భద్రత కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వండి

**సికింద్రాబాద్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** రానున్న ఆషాఢ మాసం బోనాలను పురస్కరించుకొని బౌద్ధనగర్ డివిజన్‌లోని అమ్మవారి ఆలయాలకు నిధులు కేటాయించాలని ఆలయ కమిటీ నేతలు కోరారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక




కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ వార్డు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందచేశారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారని నేతలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ నేతలు ఉన్నారు

# సీ.ఎం.రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు లబ్ది

### - ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి

**ఎల్ బి నగర్,27 జూన్ (వార్త వేదిక సూర్య):** కొత్తపేట డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కు చెందిన చిన్నారి శ్రేయాన్స్ (రెండు సంవత్సరాలు) వెన్నుముక నందు కొవ్వు పెరిగిన నేపథ్యంలో నిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న నేపథ్యంలో వారి యొక్క ఆర్థికస్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి ఆ ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.



దానికి గాను వారికి 1,70,000(ఒక లక్ష డెబ్బై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. చిన్నారి తండ్రి సంతోష్ కి ఎల్.ఓ.సీ ను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట శ్రీనాధ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

### బిజెపి సీనియర్ నాయకుడు దర్గా నరేందర్

**మొయినాబాద్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానికసంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దర్గా నరేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలను సెప్టెంబర్లో 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి సీనియర్ నాయకుడు దర్గా నరేందర్ డిమాండ్ చేశారు. గురువారం శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికలను సెప్టెంబర్లో 30లోగా నిర్వహించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించే అధికారంతోపాటు, స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అని అన్నారు.




# శ్రీ సత్య సాయి పొదుపు సంఘం 25వ వార్షికోత్సవం

### జూన్ 29న సర్వసభ్య వార్షికోత్సవానికి ఆహ్వానం

### అధ్యక్షులు పగిడిమర్రి సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్

**మైలర్‌దేవ్‌పల్లి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ శ్రీ సత్య సాయి పొదుపు సంఘం (శ్రీ సత్యసాయి పరస్పర సహాయక సంఘం పరిమిత) తమ 25వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 29వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశం శివరాం పల్లిలోని ప్రజ భవన్‌లో జరుగుతుందని సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్య నారాయణ, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వార్షికోత్సవ సమావేశంలో పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి ఆమోదం తెలపనున్నారు. గత సమావేశం





తీర్మాణాల ధ్రువీకరణతో పాటు, ఏప్రిల్ 1, 2024 నుండి మార్చి 31, 2025 వరకు గల వార్షిక నివేదికకు ఆమోదం పొందబడుతుంది. అదే కాలానికి సంబంధించిన వసూళ్లు-చెల్లింపుల పట్టీ, ఆదాయ-వ్యయాల పట్టిక, మరియు మార్చి 31, 2025 నాటికి ఆస్తి-బాధ్యత పట్టికలకు కూడా ఆమోదం లభిస్తుంది. అధ్యక్షుల అనుమతితో ఇతర ముఖ్యమైన అంశాలపై కూడా చర్చ జరుగుతుందని ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ తెలియజేశారు.

సభ్యులందరికీ సూచనలు:

సమావేశానికి హాజరయ్యే ప్రతీ సభ్యులు తమ సంఘం పాస్ పుస్తకాన్ని తప్పనిసరిగా తీసుకురావాలి. పాస్ పుస్తకం లేనివారికి లోపలికి ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. సభ్యులకు వెండి బిళ్ల బహుమతిగా ఇవ్వబడుతుంది. అయితే, డిఫాల్టర్లకు మరియు ఆర్‌డీలకు వెండి కాయిన్ ఇవ్వబడదని తెలిపారు. హాజరైన సభ్యులందరికీ భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం వెల్లడించింది. సంఘ సభ్యులందరూ ఉదయం 9:30 నిముషాలకే హాజరై ఈ మహాసభను విజయవంతం చేయాలని అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శి కోరారు.





# మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా మధుచారి నియామకం

### - మాజీ మంత్రి సబితా, కార్తీక్ రెడ్డి ఆశీర్వాదం

**మైలర్‌దేవ్‌పల్లి,27 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్‌లోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్ వాంబే కాలనీకి చెందిన మధు చారి, భారతీయ రాష్ట్ర సమితి డివిజన్ యువజన అధ్యక్షుడు అకేం రాఘు యాదవ్ ఆధ్వర్యంలో, మైలర్ దేవ్ పల్లి డివిజన్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా శుక్రవారం నియమితు లయ్యారు.

ఈ సందర్భంగా మధు చారి, మాజీ మంత్రివర్యులు మరియు మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి,నియోజకవర్గం ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి, వారి ఆశీస్సులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో యువతకు కీలక పాత్ర ఉంది. మధు చారి లాంటి యువ నాయకులు పార్టీ మార్గదర్శకత్వాన్ని నిబద్ధతతో అనుసరిస్తూ, విద్యార్థుల సమస్యలపై చొరవ చూపాలి. డివిజన్ స్థాయిలో యువతలో పార్టీ సిద్ధాంతాలు విస్తృతంగా ప్రచారం చేయాలి. పార్టీ శక్తిని సమాజం సేవలో ఉపయోగించాల్సిన బాధ్యత ప్రతి యువ నేతపై ఉంది అని ఆమె అన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ... పార్టీకి పునాది స్థాయిలో ఉండే విద్యార్థి విభాగం ఎంతో కీలకం. మధు చారి వంటి ఉత్తమ ప్రవర్తన కలిగిన యువ నాయకుడిని డివిజన్ స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం గర్వకారణం. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే మా లక్ష్యం. విద్యార్థుల అభిప్రాయాలను పార్టీకి చేరవేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి పాటుపడేలా మధు చారి పనిచేస్తారని నమ్మకం ఉంది అని తెలిపారు.

అలాగే ఆయన పిలుపునిస్తూ విద్యార్థుల సమస్యలపై చొరవ చూపుతూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలి. ప్రతి యువకుడు పార్టీ సిద్ధాంతాలను అవగాహన చేసుకుని, ప్రజాసేవ దిశగా ముందుకు సాగాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి డివిజన్ సీనియర్ నాయకులు మైసి రెడ్డి, అరుణ్ ముదిరాజ్, రవి యాదవ్, బి ఆర్ ఎస్ వి సభ్యులు శ్రీకాంత్, విశాల్, రాజు, నాని, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమావతిపేట్‌లో జైభీమ్ జైరామ్ సంఘం భవనంలో ఎంపికైన కొత్త కమిటీ

### ఐక్యతకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలతో బలమైన అడుగు

**మైలర్‌దేవ్‌పల్లి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్31వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి బస్తి నుండి మాదిగల భాగస్వామ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ పిలుపునిచ్చారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ప్రేమావతిపేట్ గ్రామంలో గురువారం రాత్రి నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదగిరి మాదిగ మాట్లాడుతూ... మాదిగలమని చెప్పుకోడమే కష్టమైన స్థితి నుండి, మాదిగలమని గర్వంగా చెప్పుకునే స్థాయికి రావడం ఇదంతా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆవిర్భావం వల్లే సాధ్యమైంది అని వ్యాఖ్యానించారు.



ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు పోతురాజు యాదయ్య మాదిగ, నాన్నగారి రాంచేందర్ మాదిగలు సమావేశాన్ని నిర్వహించగా, జైభీమ్ జైరామ్ సంఘం భవనంలో సంఘం అధ్యక్షుడు గోల్కొండ రాజు కుమార్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం మాదిగల సమక్షంలో గ్రామ కమిటీని నియమించారు.

అధ్యక్షుడు ఎడ్లకాడి చంద్రశేఖర్ మాదిగ , ప్రధాన కార్యదర్శి గోల్కొండ శ్రీహరి మాదిగ, ఉపాధ్యక్షులు కాసారం మహేష్ మాదిగ, మంగలారం బాబురావు మాదిగ, కోశాధికారి: కవ్వగూడెం గౌతమ్ మాదిగ, ఆర్గనైజర్ కవ్వగూడెం జనార్ధన్ మాదిగ, ఆర్గనైజర్ కవ్వగూడెం జనార్ధన్ మాదిగ, జాయింట్ కార్యదర్శులు: జి.అక్షయ్ మాదిగ, ఎ.సూర్య అంకిత్ మాదిగ, సభ్యులుగా గోల్కొండ ద్వారకేష్ మాదిగ, బండారి వికాస్ మాదిగ, దాసరి ప్రేమ్ సాగర్ మాదిగ, గొల్లపల్లి అనిరుద్ మాదిగ, ఎరుకలి నర్సింగ్ రావు మాదిగ, గడ్డం హరి మాదిగ ఈ సమావేశంలో గోల్కొండ లేవి రాజ్ మాదిగ, బి.ఆర్. సుమన్ మాదిగ, ఆగపల్లి నర్సింహా మాదిగ, గడ్డం చింటు మాదిగ, ఎడ్లకాడి అనిల్ మాదిగ, టి.మోజెస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కలెక్టర్ హరిచందనను కలిసిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల నూతన జిల్లా కలెక్టర్ హరి చందన ను మర్యాదపూర్వకంగా కలిశారు డివిజన్ లో ఉన్న కొన్ని ప్రభుత్వ భూములను ప్రయివేట్ వ్యక్తులు కబ్జాకు ప్రయత్నిస్తున్నట్లు ఆమె కలెక్టర్ గారికి తెలిపారు ప్రభుత్వ భూములను కాపాడాలని, అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సీతఫలమండి డివిజన్ సంబంధించిన తారా బాయ్ అనే వృద్ధురాలు పెన్షన్ రావడం లేదని ఏమి కారణాల వల్ల పెన్షన్ తొలగించారు తెలియదు అని ఆమె పెన్షన్ పై ఆధారంతో జీవనం సాగిస్తోందని స్పెషల్ కేస్ గా పరిగణించి మళ్ళీ పెన్షన్ వచ్చేలా



చర్యలు తీసుకోవాలని కోరారు

సీతఫలమండి డిగ్రీ కళాశాలలో నిర్మాణంలో ఉన్నందున విద్యానగర్ లోని డిగ్రీ కళాశాలకు షిఫ్ట్ చేయడం జరిగింది ప్రస్తుతం విద్యానగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు 25 లక్షలు మజూరు చేసినట్లు కార్పొరేటర్ సామల హేమ గారికి కలెక్టర్ గారు తెలియజేశారు.

సుభాష్ చంద్రబోస్ నగర్ లో మిగిలిన డబుల్ బెడ్రూం లను లబ్ధిదారులకు మంజూరు అయ్యాయి అని త్వరలోనే ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలు అందజేస్తారు అని కార్పొరేటర్ తెలిపారు.

# మైలార్‌దేవ్‌పల్లిలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగ

### శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలి

### దైవభక్తి ఉంటేనే జీవితం సాఫీగా కొనసాగుతుంది. - దైవ కార్యమే పుణ్యకార్యం: నియోజకవర్గ ఇంచార్జ్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి పరిధిలో పూరి జగన్నాథ్ రథయాత్ర పండుగను పురస్కరించుకొని కాటేదాన్ డివిజన్‌లోని శ్రీ జగ న్నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. కాటేదాన్ హనుమాన్ దేవాలయం నుండి లక్ష్మీ గూడా హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయం వరకు నిర్వహించిన రథ యాత్రలో అధిక సంఖ్యలో భక్తులు ఈ యాత్రలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పండుగను ఘనంగా






జరిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఈ పుణ్య ఘట్టానికి హాజరైన భక్తులందరికి శ్రీ జగన్నాథ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నాం. ఈ విజయవంత మైన కార్యక్ర మానికి సహకరించిన పోలీసు శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గోద పాండు యాదవ్, మన్మోహన్ రెడ్డి గాయదర్, అభిమన్యు, పొప్పట్ మున్నా, ఎన్ను శంకర్ రెడ్డి, రమేష్ రెడ్డి, జగన్నాథ్ కమిటీ సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# చేనేత సమస్యలను పరిష్కరించాలి

### జిల్లా చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం

**భూదాన్ పోచంపల్లి, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** చేనేత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా చేనేత జన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం యాదాద్రి జిల్లా చేనేత జోలి శాఖ ఏడి శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ట్యాగ్ కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి సహకార సంఘంలో సభ్యత్వం కల్పించి తక్షణమే చేనేత సహకార సంఘం ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. నేసిన వస్త్రాలు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర గిట్టుబాటు లేక మాస్టర్ వివర్లు , చేనేత కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని , తక్షణమే వస్త్ర కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు. చేనేత రుణమాఫీ ప్రకటన చేసి 9 నెలలు గడుస్తున్న నేటికీ అమలుకు నోచుకోలేదని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మగ్గం కలిగి ఉండి జియో ట్యాగ్ లేని వారిని గుర్తించి జియో ట్యాగ్ వేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వ అమలు చేసిన 40 శాతం యారన్ సబ్సిడీని పునరుద్ధరించి , అమలు చేయాలని



డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులు వేషాల మురళి, ప్రధాన కార్యదర్శి ఆటిపాముల మహేందర్ , ప్రతినిధులు గజ్జల రామకృష్ణ, వడ్డేపల్లి విష్ణు, మసనం రాములు, తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల అక్రమ అరెస్టు

### అరెస్టులతో పోరాటాలు ఆగవు : ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి

**నాంపల్లి, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** నల్గొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)తో పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని వారికి అన్ని వసతులు కల్పించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈరోజు హైదరాబాద్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా సిఐటియు నాయకుల్ని గ్రామపంచాయతీ సిబ్బందిని నాంపల్లి పోలీస్ స్టేషన్ లో అక్రమ అరెస్టు చేసినారు.

ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వారు సమస్యలను చెప్పుకుందామని హైదరాబాద్ కు వెళ్తుంటే ముందస్తుగా అరెస్టు చేయటం ప్రభుత్వాని సరైనది కాదు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గ్రామపంచాయతీ వర్కర్స్ లకు జీతాలు పెంచుతామని మల్టీపర్పస్ విధానం రద్దు చేస్తామని ఆనాడు ప్రభుత్వం చెప్పింది అందరం కలిసి గ్రామ పంచాయతీ కార్మికులు అందరూ ఓట్లు వేసి గెలిపించుకున్నారు.

ఈరోజు సంవత్సరం నర కవస్తున్నప్పటికీ వాళ్ల గురించి పట్టించుకునే నాధుడే లేకపోవడం చాలా దుర్మార్గమైన చర్య కనీసం వాళ్ళకి ఇప్పటికైనా వాళ్ల సమస్యలు పట్టించుకోని మల్టీ పర్పస్




విధానాన్ని రద్దు చేయాలని అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలు ఇవ్వలేనటువంటి గ్రామపంచాయతీలు కొన్ని ఉన్నాయి కాబట్టి వెంటనే వాటిని చెల్లించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈరోజు డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో అరెస్ట్ అయిన వారు గాదెపాక మరియమ్మ, ఎదుల్ల రాములమ్మ, ఈరమ్మ, సులోచన, చంద్రమ్మ,వెంకటయ్య, తేజ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరేగింపు

**భూదాన్ పోచంపల్లి, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** కట్ట మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

అనంతరం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ దేవాలయ పునర్నిర్మాణ కమిటీ



అధ్యక్షుడు ముప్పిడి శ్రీని వాస్, ఉపాధ్యక్షులు నల్ల నాగేష్, ప్రధాన కార్యదర్శి దొడ్డమోని దినేష్, సహాయ కార్యదర్శిలు గోరుగంటి బాలయ్య,
సంకు నర సింహ, కోశాధికారులు కొమ్మ చంద్రయ్య, వంగూరి సైదులు, గౌరవ అధ్యక్షులు ఇబ్రహీంపట్నం అంజయ్య, పోతగల దానయ్య, కొమ్ము లక్ష్మణ్, గౌరవ సలహాదారులు గుణిగంటి మల్లేష్ గౌడ్, గౌరవ సభ్యులు బాల్ రెడ్డి, సొల్లు లింగయ్య, పెద్దల యాదయ్య, కొమ్ము ఉశయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు

**భూదాన్‌పోచంపల్లి, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు పిలుపునిచ్చారు. శుక్రవారం భూదాన్ పోచంపల్లిలో సిఐటియు మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలలో అనేక మార్పులు చేస్తుందని అన్నారు. కార్మికులను జీవించకుండా చేసే ప్రక్రియను కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగానే జూలై 9 వ తేదీన దేశవ్యాప్తంగా కార్మిక వర్గం మొత్తం సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను నేడు కాలరాస్తూ 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా చేస్తుందని తెలిపారు. పెట్టుబడిదారుల చేతుల్లో కార్మిక వర్గాన్ని తాకట్టుపెట్టి పేరుకు



మాత్రమే కేంద్ర ప్రభుత్వంగా ఉంటూ మొత్తం పెట్టుబడి దారి గుప్పట్లో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న కేంద్ర ప్రభుత్వం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు సరైన వేతన ఇవ్వకుండా కేవలం 3000 రూపాయలతో నెల మొత్తం వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ పెట్టిన పెట్టుబడి కూడా ప్రతి నెల ఇవ్వకుండా మూడు నుండి ఐదు నెలలకు పెట్టుబడిని అందిస్తుందని అన్నారు.

శిశు సంక్షేమ రంగాన్నికి సరైన బడ్జెట్ కేటాయించకుండా ఉండి కనీసం పోచంపల్లి మండల పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నిర్వహిస్తుందని, హమాలీలకు రక్షణ లేని స్థితిలో వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులను ఆన్లైన్లో నమోదు చేయాలని కమిషనర్ కార్యాలయానికి వెళుతున్న గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ అరెస్టు చేయడానికి సిఐటియు ఖండిస్తున్నామని తెలిపారు. కార్మికులందరికీ కనీస వేతనాల జీవోను అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలను కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు , పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి సిఐటియు నాయకుల వెంకటమ్మ ,వసంత, ఉమారాణి , సరస్వతి, సాలమ్మ, లక్ష్మీ, కవిత, కౌసల్య, భాగ్య, సత్తయ్య ,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అధికారులందరూ తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**భువనగిరి/కలక్టరేట్/వార్తా వేధిక సూర్య ప్రతినిధి** వార్డు అధికారులందరూ తమ ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. శుక్రవారం రోజున భువనగిరి పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులతో మరియు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...ముఖ్యంగా వార్డు అధికారులందరూ వారి యొక్క ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు.వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది.

వార్డు ఆఫీసర్ ఆఫీస్‌లో ఉండకుండా వార్డులో తప్పక ఉండాలన్నారు. వార్డు అధికారి తప్పనిసరిగా ప్రతిరోజు వార్డుల యందు ఉదయం మరియు సాయంత్రం సందర్శించాలని, ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండాలని, ప్రతి వార్డు యందు వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా అనగా నీటి సమస్య, వీధిలైట్ల సమస్య, శానిటేషన్ సమస్య, మరణ






లేదా జనన ధ్రువీకరణ పత్రాల కొరకు, ఇంటి పన్ను విధింపు, మ్యుటేషన్, భవన నిర్మాణం అనుమతులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, వాణిజ్యపరమైన పన్నులు, ఆస్తిపన్ను నీటిపన్ను మరియు ఇతర పన్ను వసూళ్లు మొగ్గు పనులన్నీ కూడా వార్డు అధికారి అందుబాటులో ఉండి ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. వార్డులో ఆర్.పి.లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వార్డుల వారీగా యొక్క నిర్మాణ పురోగతిపై సమీక్షించడం జరిగింది. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, తహసిల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారెడ్డిపల్లి కాలువ పునర్నిర్మాణ పనులలో ఇండ్లను ఇంటి స్థలాలను తొలగించవద్దు

**రామన్నపేట,జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** కొమ్మాయిగూడెం గ్రామంలో ధర్మారెడ్డిపల్లి కాల్వ పునరనిర్మాణ పనుల్లో భాగంగా పేదలు నిర్మించుకున్న ఇండ్లు, ఇంటి స్థలాలను కూల్చకుండా ప్రత్యామ్నాయం చూపాలని శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ఇరిగేషన్ అధికారులను డిమాండ్ చేశారు.ఇటీవల అధికారులు మార్కింగ్ పెట్టడంతో జిల్లా కలెక్టర్‌కు బాధితుల పక్షాన సిపిఎం ఆధ్వర్యంలో వినతి అందించగా భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ జగన్నాథ రావు,డిఇ కృష్ణారెడ్డి, ఏఇ బాలరాం ఇతర ఇరిగేషన్ అధికారులు పరిశీలనకు రాగ గ్రామస్తులు, బాధితులు అధికారులతో వాగ్వాదం చేశారు.ఈ సందర్భంగా జల్లెల పెంటయ్య మాట్లాడుతూ గత 18 సంవత్సరాల క్రితం భూసేకరణ చేసి కాల్వ నిర్మించి ఇప్పుడు ఎలాంటి నోటీసులు లేకుండా అప్పులు చేసి కొనుక్కొని, తరతరాలుగా ఉంటున్న ఇండ్లను తొలగిస్తామంటే ఊరుకునేది లేదని అన్నారు. వెంటనే అధికారులు సమగ్రంగా సర్వే నిర్వహించి కాల్వ పనులకు ప్రత్యామ్నాయంగా



ఆలోచన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు కందుల హనుమంతు, శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, అంతటి నరసింహ, కల్లూరి జంగయ్య, శానగొండ రాము, జల్లెల మల్లేశం,ఆకిటి శ్రీను, జాల నరేష్, దగ్గుల నరేష్, బాణాల నవీన్ రెడ్డి, తిరుపాల పాండు, జాల చంద్రయ్య, దావనూరు యాదయ్య, తీర్పాల వెంకన్న, అవనగంటి శేఖరు, మోటే నరేష్,సాపిడి నరసింహ, తండ లింగయ్య,బాత్క బుగ్గ స్వామి, బాత్క మహేష్,బాత్క బిక్షం,,రేపాక రమేష్,బోయపల్లి శంకర్,, జాల లక్ష్మమ్మ, జాల నిర్మలమ్మ, బోయపల్లి వసంత,బోయపల్లి యాదమ్మ, తిరుపాల లక్ష్మమ్మ, వీరమల్ల శివ తదితరులు పాల్గొన్నారు.






## పేదవాడి ఇంటికల కాంగ్రెస్‌తోనే సాధ్యం: వాకిటి

**వలిగొండ, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** పేదవాడి ఇంటికలను సహకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అరూరు గ్రామంలో బుడ్డ బాలయ్య కు మంజూరైన ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, బండారు మహిపాల్ రెడ్డి, బుర్ర శ్రీశైలం, దామెర అంజయ్య, భత్తిని వెంకటేష్, రెబ్బాస్ నరేష్, కసిరబోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**వలిగొండ, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బుర్ర శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో



విడుదలైన 60 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి బాధితునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, బండారు మహిపాల్ రెడ్డి, దామెర అంజయ్య, బత్తిని వెంకటేష్, రెబ్బాస్ నరేష్, కసిర బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నోటుబుక్స్, పలకలు పంపిణీ

**వలిగొండ, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** దాతల సహకారంతో విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆలకుంట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ప్రముఖ వ్యాపారవేత్తలు చీకటి మల్ల



శివప్రసాద్, చీకటిమల్ల హరిబాబు వారి తల్లి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో సమాజ సేవకులు అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పన కోసం సంప్రదించగానే ముందుకు వచ్చి విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, ఉష, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 27/06/2025,** శుక్రవారం

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 15,54,417/-**

**శ్రీ స్వామి వారికి 720 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 36,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 76,350/- |
| కైంకర్యములు | - | 2501/- |
| సుప్రభాతం. | - | 2,900/- |
| బ్రేక్ దర్శనం. | - | 98,700/- |
| వ్రతాలు | - | 37,600/- |
| వాహన పూజలు | - | 11,100/- |
| VIP దర్శనం | - | 1,50,000/- |
| ప్రచారశాఖ | - | 10,750/- |
| పాతగుట్ట | - | 14,450/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 2,22,500/- |
| యాదఋషి నిలయం | - | 50,064/- |
| సువర్ణ పుష్పార్చన | - | 75,400/- |
| శివాలయం | - | 10,150/- |
| శాశ్వత పూజలు | - | 8,500/- |
| పుష్కరిణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 7,10,270/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 14,382/- |
| విమాన గోపురం | - | Nill |
| లీజెస్ | - | 22,000/- |
| ఇతరములు | - | Nill |








## మదర్ డైరీ చైర్మన్‌గా మల్లం కిష్టయ్య గౌడ్

**వలిగొండ, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):**
మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో శుక్రవారం మదర్ డైరీకి జరిగిన డైరెక్టర్ల ఎన్నికల్లో మల్లం కిష్టయ్య గౌడ్, గుండు లక్ష్మమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం జరిగిన చైర్మన్ ఎన్నికల్లో మల్లం కిష్టయ్య గౌడ్ ను డైరెక్టర్లు ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సమస్యల పైన అదేవిధంగా వారి సంక్షేమం కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, సంఘం అభివృద్ధికి పాటుపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కంచర్ల మధుసూదన్ రెడ్డి, గాడిపల్లి సుజాత, మారబోయిన పరశురాములు, బూడిద రామ చంద్రు, ఉక్కుర్తి బాలయ్య, మందుల కిష్టయ్య, కల్యూరి బాలకృష్ణ, నారీ ముత్యాలు, బూడిద చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ పాల ఉత్పత్తిదారుల చైర్మన్‌గా పురుషోత్తం ఏకగ్రీవ ఎన్నిక

**మోత్కూరు, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండల పరిధిలోని పాలడుగు గ్రామంలో శ్రీరామ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా మిరుదొడ్డి పురుషోత్తం (కాంగ్రెస్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతోపాటు నూతన డైరెక్టర్లుగా సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కందిగట్ల అచ్చయ్య




ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతన చైర్మన్ పురుషోత్తం శుక్రవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతర కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ముక్కెర్ల మహేష్, పులగం వెంకట్ రెడ్డి, పల్లపు వెంకన్న, దడిపల్లి వెంకటయ్య, అంతటి నర్సయ్య, మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

## పనకబండ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా లోతుకుంట లచ్చయ్య ఏకగ్రీవ ఎన్నిక


**మోత్కూరు, జూన్ 27(వార్త వేదిక సూర్య):** మండలంలోని పనకబండ గ్రామంలో పాల ఉత్పత్తిదారులు చైర్మన్ గా లోతుకుంట లచ్చయ్య(బి.ఆర్.ఎస్) డైరెక్టర్లుగా లోతుకుంట యాదయ్య , గురజాల దశరథ్, బోటిక అంజయ్య లు ఏకగ్రీవంగా




ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఎన్నికల అధికారి బత్తిని కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పాల ఉత్పత్తిదారుల చైర్మన్ లోతుకుంట యాదయ్యను బి.ఆర్.ఎస్ మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ఎస్. మండల అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు లోతుకుంట స్వామి, మాజీ సర్పంచ్ బత్తిని తిరుమలేష్ , స్థానికులు నల్లపోగుల ఉప్పలయ్య , పైళ్ళ బుచ్చయ్య, ముక్కముల అంజయ్య , పొన్నెబోయిన నర్సయ్య, బత్తిని ప్రభాకర్, పొన్నె బోయిన మత్స్య గిరి, నల్ల పోగుల సతీష్ , ఎం. డి. దస్తగిరి, ఎండి అచ్యుత్, ఎం.డి.అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శ..

**మోత్కూరు, జూన్ 27(వార్తా వేదిక సూర్య):**
మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన అండెం కరుణాకర్ రెడ్డి ఇటీవల పాముకాటుతో గురై మరణించారు, అదే గ్రామానికి చెందిన సత్తయ్య అనారోగ్యంతో



మరణించారు. ఆయా కుటుంబాలను స్థానిక శాసన సభ్యులు మందుల సామేల్ శుక్రవారం నాడు పరామర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహ్మా రెడ్డి , సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు జిట్ట లక్ష్మయ్య అంతటి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి/కలక్టరేట్/వార్తా వేధిక సూర్య ప్రతినిధి:**
2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్, కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలని, విద్యార్థిని,విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుకై, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్స్ , ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు నిబద్ధతతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్ , జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లడుతూ ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు.

ఈ విద్యా సంవత్సరంలో మన విద్యా వ్యవస్థల్లో ఎలాంటి మార్పులు రావాలి, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం



అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని దానికనుగుంగా బోధన చేయాల న్నారు. వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్‌లు పెట్టాలన్నారు. పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే స్లిప్ టెస్ట్ లు పెడుతూ వారు చదివే విధానాన్ని గమనిస్తూ ఉండాలి అన్నారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు.

మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రతి విద్యార్థికి ఇప్పటి నుండే అభ్యాస దీపిక ఇవ్వాలని కోరారు. ప్రతి రోజు ప్రేయర్ లో వ్యక్తిగత శుభ్రత మరియు, డ్రగ్స్ పై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన



కల్పించాలన్నారు.

విద్యార్థుల విషయంలో వీక్‌గా ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్‌లు చేయించాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులతో మొక్కలు నాటించా లన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 200 సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు,మండల ఎడ్యుకేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతి సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- అదనపు రెవిన్యూ కలెక్టర్**

**మోత్కూరు, జూన్ 27 (వార్త వేదిక సూర్య):** ఈనెల 3 నుంచి 18 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరిత్వరగా పరిష్కరించాలని జిల్లా అదనపు రెవిన్యూ కలెక్టర్ వీరారెడ్డి తహాశీల్దార్ ను ఆదేశించారు. శుక్రవారం నాడు మోత్కూరు తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులలో సాదా బైనామ నుంచి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాల న్నారు. రెవెన్యూ సదస్సులు ద్వారా వచ్చిన అన్ని దరఖాస్తులు జులై 31 లోగా పరిష్కరిస్తామన్నారు . ప్రభుత్వ భూములను ఎవరైనా అక్రమిస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం తహాసిల్దార్ కార్యాలయం



రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి.జ్యోతి. డిప్యూటీ తహా శీల్దార్ ఎం.ఉపేందర్,



ఆర్.ఐ.లు శ్రీనివాస్, సుమన్, రికార్డు అసిస్టెంట్ దాసరి వీరన్న, రెవెన్యూ సిబ్బంది నర్సింహ్మా, స్వామి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**మోత్కూరు, జూన్ 27 (వార్త వేదిక సూర్య):**
మోత్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నాడు జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని ,వంట నాణ్యత పరిశీలించి మధ్యాహ్నం భోజనం విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం వంటలు అందిస్తున్నారా లేదా ఉపాధ్యాయుల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులు వంట నాణ్యతపై ఇతర విషయాలపై ఏదైనా సమస్యలు వస్తే వెంటనే పరిగణము తీసుకొని వాటి సమస్య పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు. మెనూ పకారం మధ్యాహ్నం భోజనాన్ని సక్రమంగా అందించాలని ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్నం భోజన విషయంలో ఏలాంటి పొరపాట్లు జరిగితే కఠినమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ పి. జ్యోతి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల శాఖ తరపున అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి వినతి పత్రం అందజేత

**ఆత్మకూరు (ఎం),జూన్ 27( వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకి ఆత్మకూరు మండల శాఖ తరఫున వినతి పత్రం ఇవ్వడం జరిగింది తెలంగాణ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రయత్నిస్తున్న అక్రమదారులు వారిపైన చర్యలు తీసుకోవాలని వెంటనే ఆ యొక్క ఇంటి నిర్మాణం నిలిపివేయాలని ఈ రోజు ఎమ్మార్వో, ఎంపీడీవో, కార్యదర్శి లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ బిజెపి రాష్ట్ర నాయకులు బొట్టు



అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లలో అవకతకుల జరుగుతున్నాయని ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో చెరువులో బఫర్ జోన్ ఎఫ్.టి.ఎల్ పరిధిలో ఉన్నటువంటి ఇండ్లను తొలగించడం చేస్తూ ఉంటే ఆత్మకూరు మండల కేంద్రంలో మాత్రం ఇందిరమ్మ ఇల్లు ప్రొసీడింగ్ ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన చెరువులో ఇల్లు కట్టడానికి అబ్బయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు బొబ్బలి ఇంద్రారెడ్డి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ ఎస్సీ మోర్చా మండల పార్టీ అధ్యక్షులు మేడి సాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య బిజెపి నాయకులు సాయి రెడ్డి చంద్రారెడ్డి కొత్త భాస్కర్ రెడ్డి బీజేవైఎం నాయకులు మజ్జిగ నరేష్ బండారు సాయి తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి బాసటగా ఉంటా: ఎమ్మెల్యే

**మోత్కూరు, జూన్ 27( వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన బుషిపాక వినోద్ ఇటీవల అనారోగ్యానికి గురై మరణించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వినోద్ ను స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ శుక్రవారం నాడు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినోద్ కుటుంబానికి అన్ని విధాలుగా బాసటగా ఉంటానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, మాజీ కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి, మండల కాంగ్రెస్ నాయకులు జంగ నాగయ్య , మందుల సురేష్, మర్రిపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంట రుణాలను ఇవ్వాలని డి సి.సి.బి.కి తీర్మానం




**మోత్కూరు, జూన్ 27(వార్త వేదిక సూర్య):**
రైతులకు కొత్త పంట రుణాలను ఇవ్వాలని డి.సి.సి.బి ఛైర్మెన్ ను కోరినట్లు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం నాడు స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన 29వ సర్వసభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ఖరీఫ్ సీజన్‌కు, అలాట్మెంట్ మంజూరు సహకార , సంఘానికి ఇవ్వాల్సిన డివిడెంట్ వరి ధాన్యపు కొనుగోలుపై కమీషన్ ఇవ్వాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం డైరెక్టర్లు గుర్రం లక్ష్మీ నర్సింహ్మా పురుగుల మల్లయ్య, సామ పద్మా రెడ్డి, తాళ్లపల్లి స్వామి, బండ పద్మ జిట్ట లక్ష్మయ్య, సంఘం కార్యదర్శి కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఏఈఓపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారికి ఫిర్యాదు

**వలిగొండ జూన్ 27 (వార్తా వేదిక సూర్య):**
తన సాగు భూమికి రైతుబంధు పడకుండా అడ్డుకున్న ఏఈఓ పై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన చలిచీ మల లక్ష్మమ్మ శుక్రవారం జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నెంబర్ 240 లో సాగు చేస్తున్న భూమిపై రైతుబంధు పడకుండా అడ్డుకొని తీవ్ర నష్టం కలగజేశారని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## నూతన ఆర్ అండ్ బి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శివకుమార్ నాయుడు ఐఏఎస్

**దేవరకొండ, జూన్ 27(వార్తా వేదిక సూర్య):** నూతనంగా ఆర్ అండ్ బి కమిషనర్ శివకుమార్ నాయుడు ఐఏఎస్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టినాడు. దేవరకొండ నియోజకవర్గంలోని నక్కలగండి, ఎస్ ఎల్ బి సి టర్నెల్, పెండ్లిపాకల మరియు శివన్నగూడెం ప్రాజెక్ట్ లను సందర్శించి పూర్తి సమాచారాన్ని ఇరిగేషన్ మరియు రెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ ఎల్ బి సి టర్నెల్ లోవారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన్న అనంతరం నక్కలగండి R&R ప్యాకేజీ మరియు ఎల్ ఏ అథారిటీలో ఉన్న సమస్యల గురించి వివరించడం జరిగింది. గతములో ఉన్న కమీషనర్ శ్రీ వినయ్ కృష్ణ రెడ్డి ఐఏఎస్‌కి దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ నక్కలగండి తండా వాసులకు జరిగిన నష్టం గురించి స్వయన వారే కార్యాల యానికి వచ్చి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన విషయాన్నీ వారికీ చెప్పగా సానుకూలంగా స్పందించిన కమీషనర్ ఆర్డీవో దేవరకొండ కూడా మీకున్న సమస్యలను వివరించారని పూర్తి సమాచారాన్ని తెప్పించికొని వీలైనంత తొందరగా మీ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం జరిగింది.



## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ

**దేవరకొండ, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు కు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశాలతో తెల్దేవరపల్లి లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇంటికి అధికారులతో కలిసి భూమి పూజ చేసిన దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేండ్ల బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తెల్దేవరపల్లి లో ఒక్క పేదోడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే నిల్వనీడలేని పేదోళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన విధంగా మాట తప్పకుండా అర్హులైన పేదవాళ్లకు ఇల్లు ఇచ్చి మాట నిలబెట్టుకున్నామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్ దక్కకుండా ప్రజలు బుద్ధిచెప్పడానికి సిద్ధమాయ్యరన్నారు.



ఈ కార్యక్రమలో మాజీ ఎంపీటీసీ బొద్దికూర మహాలక్ష్మయ్య. మాజీ సర్పంచ్ సపావత్ పాప నాయక్. హౌసింగ్ ఏఈ సందీప్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొంపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సపావత్ లక్ష్మా. బెల్లి వెంకన్న యాదవ్.కేతావత్ గ్యామి నాయక్. నున్సావత్ రాములు. మేకల వెంకటేష్, లింగంపల్లి అంజయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకాన్ని వెంటనే ప్రారంభించి అర్హులకు ఇవ్వాలి : డివైఎఫ్ఐ

**నల్లగొండ, జూన్ 27 (వార్తా వేదిక సూర్య):** రాజీవ్ యువ వికాస్ పథకాని వెంటనే ప్రారంభించి అర్హులకు వారికి ఇవ్వాలని కోరుతూ, డి వై ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నల్గొండ కలెక్టరేట్ లో ఎ ఓ మోతిలాల్ కి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండడానికి రాజీవ్ యువ వికాస్ పథకం తీసుకు వస్తున్నాము అని ప్రకటించారు. జూన్ 02 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు నిరుద్యోగులకు పథకం ద్వారా నిధులు కేటాయిస్తామని ప్రకటించిది, కాని ఇంతవరకు మళ్ళీ ఈ పథకం గురించి ఎటువంటి ముందడుగు లేదు.




ప్రభుత్వం వెంటనే రాజీవ్ యువ వికాస్ పథకానికి అధిక నిధులు కేటాయించి, అర్హులైన నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు.నిరుద్యోగులను మోసం చేయాలనుకుంటే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం రవినాయక్, జిల్లా నాయకులు కట్ట లింగస్వామి, ఎండీ అక్రమ్, వడ్డాగాని మహేష్,పాలది కార్తీక్, ఖభంపాటి అంజి, బూర్గు గోపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనతో పాటు కులగణన సదస్సుకు విచ్చేయుచున్న రాజ్యసభ సభ్యులు డా.కే.లక్ష్మణ్

**- పాలకూరి రవిగౌడ్ అధికార ప్రతినిధి**

**నల్లగొండ,27 జూన్(వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన జనగణనతో పాటు కులగణన అవగాహన సదస్సుకు బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు డా కే లక్ష్మణ్ విచ్చేయుచున్న సందర్భంగా నల్గొండ జిల్లాలోని బీసీ సామాజిక వర్గాలకు చెందిన నేతలు రావాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ కోరారు.శనివారం ఉదయం పదకొండు గంటలకు పెద్దగడియారం సెంటర్ స్టే ఇన్ హోటల్ లో సదస్సు కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతుంది ఈ సదస్సులో బీజేపీ రాష్ట్ర నాయకులు, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పాల్గొంటున్నారని ఓ ప్రకటనలో తెలిపారు.



# కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి

### జూలై 9న దేశవ్యాప్త సమ్మె

**నల్లగొండ,27 జూన్ (వార్త వేదిక సూర్య):** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోళ్ల రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ జూలై 9న కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్ల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో అమాలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని లితెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పిలుపునిచ్చారు. శుక్రవారం జులై 9న సమ్మెలో పాల్గొంటామని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనాద్ కు, ఎఫ్సీఐ, బేవరేజెస్ గోదాముల మేనేజర్లకు ,మాన్యంచెల్క అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ కు సమ్మె నోటీసులు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సందర్భంగ సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మంది హమాలీ కార్మికులు ఉన్నారని అన్నారు. వ్యవసాయ మార్కెట్లో హమాలీలు, దడువాయిలు, స్వీపర్లు, గ్రామీణ ప్రాంతాల్లో ఐకెపి అమాలీలు, రైస్, ఆయిల్ ,దాల్ ,మిల్లుల అమాలీలు, స్టీల్, సిమెంట్ ,ఫర్టిలైజర్, కిరాణం తదితర బజార్ అమాలీలు, ప్రభుత్వ రంగాలైన ఎస్ డబ్ల్యూ సి, సిడబ్ల్యూ సి గోదాము హమాలి లు సివిల్ సప్లై అమాలీలు, బేవరేజెస్ అమాలీలు, ఎలక్ట్రిసిటీ స్టోర్ అమాలీలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎఫ్సీఐ, రైల్వే గూడ్స్ షెడ్ హమాలీలు తదితర సంఘటిత అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతి పనులు చేస్తూ తమ



రక్తాన్ని చెమటగా మార్చి సరుకుల రవాణాలో కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. ఇంత చాకిరి చేస్తున్న అమాలీలకు ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి సామాజిక భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ ,బోనస్ వంటి చట్టబద్ధ హక్కులు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కార్మిక వర్గానికి స్వాతంత్రానికి ముందు తర్వాత పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో తమకున్న మందబలంతో ఆమోదింప చేస్తుందని ఆరోపించారు. ఈ కోడ్స్ అమలయితే కార్మిక హక్కులన్నీ హరించిపోతాయని రెండు సంవత్సరాలకు ఒకసారి యజమానులతో భేరసారాలు ఆడి హమాలీల కూలి రేట్లు పెంచుకునే సాంప్రదాయం లేకుండా పోతుందని, సంఘం పెట్టుకునే హక్కు, సంఘటితంగా సమ్మె చేసే హక్కు ,ఉమ్మడి భేరసారాల హక్కులు లేకుండా పోతాయని అన్నారు. హమాలీల రక్షణ కోసం భవన నిర్మాణ కార్మికుల వలె హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వం గుర్తింపు కార్డులు పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ పిల్లలకు స్కాలర్షిప్ల ప్రమాద బీమా తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే అమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు హమాలీల సంక్షేమం కోసం కొన్ని కొత్త హక్కులు కల్పించాలని పోరాటం చేస్తుంటే కేంద్ర బిజెపి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించకపోగా ఉన్న వాటినే లేకుండా చేసి బ్రిటిష్ కాలం నాటి బానిసత్వంలోకి నెట్టాలని చూస్తుందని ఆరోపించారు ఇందులేని పేద హమాలీల అందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి కేంద్రం 10 లక్షలు రాష్ట్రం 500000 ఆర్థిక సహాయం అందించి హమాలీ కాలనీలు నిర్మించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని పని ప్రదేశాలలో మంచినీరు విశ్రాంతి గదులు సైకిల్ చెట్లు మరుగుదొడ్లు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని పని ప్రదేశాల్లో ప్రమాదంలో మరణించిన హమాలీ కార్మికులకు 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా అమాలి కార్మికులందరూ సంఘటితంగా పోరాటాలకు సిద్ధం కావాలని జులై 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, ఎఫ్సీఐ హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షులు పల్లె నగేష్, బేవరేజర్స్ అమాలి వర్కర్స్ యూనియన్ కార్యదర్శి తొట్ల లింగయ్య, ఆర్టీసీ పోర్టర్స్ హమాలీ యూనియన్ అధ్యక్షులు కట్ట శంకరయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ మాన్యం చల్క అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు చింత వజ్రమ్మ ,సువర్ణ, ప్రసన్న కుమార్, నకిరేకంటి సత్తయ్య , సైదులు యాదయ్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# 29న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల ఉమ్మడి జిల్లా మహాసభ

**నల్లగొండ,27 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు), నల్లగొండ ఉమ్మడి జిల్లా మహాసభలు తేది:29-06-2025 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు, నల్లగొండలోని బస్టాండ్ పక్కన గల ఎంవిఎన్ ట్రస్ట్ భవన్ లో నిర్వహిస్తున్నామని, ఆ సంఘం జిల్లా నాయకులు పులికంటి భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఎంఈఎన్ ట్రస్ట్ భవన్లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలం బిస్తున్న ఉద్యోగ,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ,వైద్య ఆరోగ్యశాఖలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ విధానాలను ఆపాలని, కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలని,గత 28 సంవత్సరాలుగా రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం అని అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేసి, మొత్తం వైద్య ఆరోగ్యశాఖలోనే పోరాడే సంఘంగా గుర్తింపు



వచ్చింది అని అన్నారు. ఇప్పటికీ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న అన్ని క్యాడర్ల కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్,రెగ్యులర్ ఉద్యోగులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని,ఈ సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలు ఒక వేదిక కాబోతున్నాయి,అలాంటి మహాసభలకు మెడికల్ అండ్ హెల్త్ లో అన్ని క్యాడర్ల ఉద్యోగులు తప్పకుండ హాజరై మీ యొక్క సలహాలు సూచనలు అందించి మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. లిఈ మహాసభలకు యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ భూపాల్, అధ్యక్షులు ఫసీయొద్దిన్, ప్రధాన కార్యదర్శి యాదా నాయక్,ఉపాధ్యక్షులు బలరాం,సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, టౌన్ కన్వీనర్ అవుట రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మొహరం పండుగకు వీధిలైట్లు ఇతర సౌకర్యాలు కల్పించాలి

### - మున్సిపల్ కమిషనర్‌కు వినతి

**నల్లగొండ,27 జూన్ (వార్త వేదిక సూర్య):** ఈనెల 28 నుండి జూలై 6 వరకు జరుగుతున్న మొహరం పండుగ సందర్భంగా పట్టణంలో వీధిలైట్లు వేయాలని, వీధులు శుభ్రపరచాలని, ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, అశురా?న్ బడేనాల్ సాహెబ్ కాన్స్టిట్యూషన్ ఆఫ్ మేనేజ్మెంట్ కమిటీ ఎం ఏ మోహిజ్ తాహెర్ లు కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్ ను కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మొహరం పండుగ సందర్భంగా పది రోజుల పాటు నల్గొండ పట్టణంలో పీర్లు నిలిపి చివరి రోజు జూలై 6న నల్గొండ పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు చేస్తూ రాత్రి 11 గంటలకు తిరిగి వచ్చును ఊరేగింపు సందర్భంగా అన్ని ప్రాంతా లకు వీధిలైట్లు వేయాలని, ప్రతిరోజు వీధులు శుభ్రపరచాలని కోరారు. ప్రత్యేకంగా బడేనాల్ సాహెబ్ వీధిలో అన్నిచోట్ల వీధిలైట్లు వేయాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మురికి కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, అశ్రు




ఖాన్ బడేనాల్ సాహెబ్‌కాన్స్టిట్యూ షనల్ మేనేజ్మెంట్ కమిటీ ఎండి ఖదీర్ ఖాన్, ఎండి షోను, ఎండి అర్బజ్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి ప్రోమో వీడియో విడుదల చేసిన నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ,27 జూన్ (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా, నల్గొండ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ డ్రగ్స్ వ్యతిరేకంగా రూపొందించిన ప్రోమోను, జిల్లా ఎస్పీశరత్ చంద్ర పవార్ లాంఛనంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు ప్రోమోను వీడియో ఇవాళ మన నల్గొండ వీడియో జర్నలిస్ట్ అసోసియేషన్ తరఫున సమాజం అందరికీ మద్దతు తెలుపుతూ, మంచి వీడియో తయారు చేయడం జరిగింది. ఈ వీడియో అందరూ జర్నలిస్టులు డ్రగ్స్ ఒక మంచి వీడియో తయారు చేయటం జరిగింది.

ఇది చాలా వరకు సమాజానికి ముఖ్యమైన విషయం.డ్రగ్స్ బారిన పడకండి, డ్రగ్స్ వాడకండి ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే మా పోలీస్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇవ్వండి, వారిని రిహాబిలిషన్ చేయడమా లేదా,సప్లై చేసిన వారి మీద కఠిన చర్యలు తీసుకోవడం అనేది మా పోలీస్ డిపార్ట్మెంట్ చూసుకుంటది. ఇంత మంచి వీడియో చేసిన మల్లికార్జున్ కు, వీడియో జర్నలిస్టులందరికీ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీడియో జర్నలిస్ట్ అధ్యక్షుడు అల్లి.మల్లికార్జున్ (ఏబీఎన్,టీవీ) శ్రీనివాస్ గౌడ్ (సాక్షి టీవీ), రవి (బిగ్ టీవీ), రఘు( వి6 టీవీ), వెంకన్న (10 టీవీ), సలీం (హెచ్ఎం టీవీ), ఉపేందర్ టీవీ5 ,జనార్ధన్ (ఈటీవీ ),బాలు ఎన్ టివి, కుశల చారి టీవీ9, జనార్ధన్ మహా న్యూస్, వెంకన్న టీ



న్యూస్, రాజు ఐ న్యూస్, మధు మెగా టీవీ ,శంకర్ ప్రైమ్9, రమేష్ రాజ్ న్యూస్, మధు ఐ బి సి, రవి ఐ బి సి, వినోద్ ఐ బి సి,కత్తుల.హరి(రిపోర్టర్, క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ ఇంగ్లీష్ పేపర్) కారింగు శ్రీనివాస్ గౌడ్( మనం ఫోటోగ్రాఫర్) పాల్గొన్నారు.

# జులై 9 సార్వత్రిక సమ్మె

### గ్రామపంచాయతీ కార్మికుల కార్మికుల సమ్మె నోటీసులు

**నల్లగొండ,27 జూన్ (వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో గ్రామపంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నల్లగొండ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో అప్పాజీపేట, కంచన పెల్లి పంచాయతీ కార్యదర్శులు జానకి, స్వరూప లకు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నోటీసులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చాక కార్మికులను మర్చిపోయి వెట్టి చాకిరి చేయించుకుంటుందని




ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వంద సంవత్సరాల కార్మికుల ఐక్య పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తొలగించి వాటి స్థానంలో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లందరినీ కార్మికులుగా గుర్తించి సంక్షేమ పథకాలన్నీ వర్తింపచేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలను తీసుకురావడం కార్మికులను దోపిడీ చేయడమేనని అన్నారు.



కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి స్కీమ్ వర్కర్ల అందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.


ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు బక్కతోళ్ళ రేణుక, ఏనుగు వాణి ఓరుగంటి పోశాలు, మైల లింగయ్య, పోలే సుధాకర్, భీమనపల్లి మల్లయ్య, గోలి యాదయ్య, పోలే భీమయ్య, కాసర్ల భాస్కర్, పోలే లింగస్వామి, నలపరాజు హరికృష్ణ, బక్కతోల్ల ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

**తెలంగాణ రాష్ట్ర స్త్రీ నిధి అధ్యక్షురాలు గాలెంక ఇందిర**



**నాంపల్లి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రంలో స్త్రీ నిది ద్వారా మహిళా సంఘ సభ్యులకు రుణాలు అందజేయడం జరుగుతుందని స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు గాలెంక ఇందిర అన్నారు. ఇంటి పై కప్పు సోలార్ సిస్టం ఉపయోగించుకోవడం ద్వారా మహిళలు ఆర్థిక స్వలంబన పొందుతారని ఆమె అన్నారు. మహిళా సంఘ సభ్యులు ఇదివరకు తీసుకున్న స్త్రీ నిధి అప్పులు త్వరగా చెల్లించాలని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఇన్సెంటివ్ ఆరులు అవుతారని అన్నరు . స్త్రీ నిధి ద్వారా మహిళా సంఘ సభ్యులు తీసుకున్న అప్పుకు ఇన్సూరెన్స్ ఉంటుందని తెలియజేశారు. గేదలు కొనుగోలు, ఆవులు కొనుగోలుకు, చార్జింగ్ ఆటోలు, నాటు కోళ్ల పెంపకంకు. రుణాలు అందజేస్తున్నాం ఆమె తెలియజేశారు.

## గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రిన్సిపాల్ సరోజమ్మ ఎనలేని కృషి చేశారు

**సరోజమ్మ ఉద్యోగ విరమణ సన్మాన సభలో**

**గురుకుల సంస్థ కార్యదర్శి రమణ కుమార్**

**చౌటుప్పల్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల అభివృద్ధి కోసం ప్రిన్సిపాల్ సరోజమ్మ గోపాల్ రెడ్డి ఎనలేని కృషి చేశారని తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ రమణ కుమార్ ప్రశంసించారు. సరోజమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా చుట్టుకొల




గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శులు విద్యార్థిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సరోజమ్మ గోపాల్ రెడ్డి దంపతులను శాలువాలు, మెమొంటోలతో సన్మానించారు. పాఠశాల ఆవిభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో సరోజమ్మ చేసిన కృషి అందరికీ ఆదర్శ నీయమన్నారు. డిప్యూటీ సెక్రటరీ సిహెచ్ ప్రసాద్, చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజులు మాట్లాడుతూ ప్రిన్సిపల్ సరోజమ్మ విద్యార్థులకు అన్ని వేళల్లో అందుబాటులో ఉండి వారి లక్ష్యసాధన కోసం నిరంతరం కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పేరెంట్స్, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి

**దేవరకొండ, 27 జూన్ (వార్త వేదిక సూర్య):**

శుక్రవారం రోజున చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామానికి చెందిన పోదేళ్ల అంజమ్మ వెంకటయ్య గార్ల కుమార్తెలు కుమారుడు (శ్రీలత, శ్రీవాణి, శ్రీలక్ష్మి, మల్లికార్జున్) ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా నాయకులు జాలే



నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు చందంపేట పిఎసిఎస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ అంజయ్య, ఇప్ప తిరుపతి రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, తిరుపతయ్య, జల్లా అంజయ్య, పాస్టర్ ఎల్లయ్య, మరియు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## పేదల ఆకలి మీద 'పేర్ల' రాజకీయాలా..?

**- కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల**

**సికింద్రాబాద్,27 జూన్ (వార్త వేదిక సూర్య):** అన్నపూర్ణ క్యాంటీన్ ను ఇందిరా క్యాంటీన్ గా పేరు మార్చుడానికి తీసుకున్న నిర్ణయాన్ని కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తీవ్రంగా వ్యతిరేకించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2014 తరువాత పేదల ఆకలిని తీర్చాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన అన్నపూర్ణ క్యాంటీన్లు, నగరంలోని వలస కూలీలు, నిరుపేదలు, చిన్న ఉద్యోగస్తుల వద్ద మంచి పేరు సంపాదించాయి అని అన్నారు పూటకు రూ. 5కే మంచి నాణ్యతతో భోజనం అందిస్తున్న ఈ పథకం లక్షల మంది హైదరాబాదీయుల నిత్యజీవితంలో భాగమైంది అని గుర్తు చేశారు. పేదలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో ప్రారంభించిన అన్నపూర్ణ క్యాంటీన్ పథకానికి కొత్త రంగు అద్దె పనిలో GHMC స్టాండింగ్ కమిటీ పడింది. తాజా సమావేశంలో, ఈ క్యాంటీన్లను 'ఇందిరా క్యాంటీన్లు'గా మారు పేరుతో నడిపే ప్రతిపాదనకు ఆమోదం తెలపడం పట్ల దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పేర్లు మార్చడం తప్ప అభివృద్ధి చేసింది ఏమి లేదు అని విమర్శించారు బి అర్ ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలకు,కట్టిన భవనాలకు పేర్లు మార్చి రేవంత్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదని అన్నారు తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఇలా పేర్లు మారుస్తూ ప్రభుత్వాన్ని నడిపితే ప్రజలు ప్రభుత్వాన్ని మారుస్తారని తెలిపారు.



# ప్రభుత్వానికి విద్య, వైద్యం రెండు కండ్ల లాంటివి

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలి
- సిహెచ్‌సి, పీహెచ్‌సీలలో 75 శాతం నార్మల్ డెలివరీలు చేయాలి
- ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన ఏ గర్భిణీ స్త్రీని ప్రైవేటు ఆసుపత్రికి రిఫర్ చేయొద్దు
- ప్రైవేట్ ఆస్పత్రులు ప్రజల జేబులు లూటీ చేస్తున్నాయి
- చౌటుప్పల్ ఆసుపత్రిలో పేషంట్ల పట్ల డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంపై ఆగ్రహం
- వైద్యంపై అధికారులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమీక్ష



**చౌటుప్పల్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ ఆసుపత్రులలో అందించే వైద్యం ప్రజల్లో భరోసా కల్పించే విధంగా ప్రభుత్వ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది బాధ్యతతో పని చేయాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పేద ప్రజలకు సర్వీస్ చేయడానికే ఉన్నదని, ప్రభుత్వానికి విద్య, వైద్యం రెండు కళ్ళ లాంటివని, ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజల వైద్యంపై కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదనుగా ప్రైవేట్ ఆస్పత్రిలు ప్రజల జేబులు లూటీ చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యం అందుతుందని, బాగా చూస్తారని ప్రజల్లో నమ్మకం కలిగేలా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు, సిబ్బంది పనిచేయాలన్నారు. ఇటీవల కాలంలో ప్రజలపై వైద్యభారం ఎక్కువగా పడుతుందని, దానిని తగ్గించాల్సిన బాధ్యత, ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించే బాధ్యత ప్రభుత్వ డాక్టర్లు, సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వాసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి పిహెచ్సిలో 75 శాతం సాధారణ ప్రసవాలు అయ్యే విధంగా టార్గెట్ పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటినుండి ప్రతినెల వైద్య శాఖ పై సమీక్ష నిర్వహిస్తానని, వచ్చే నెల నిర్వహించే సమీక్షలో పని విధానంలో మార్పు రావాలన్నారు. భవిష్యత్తులో ప్రతి వ్యక్తి హెల్త్ ట్రాక్ రికార్డు నమోదు చేయాలని, ప్రతి గ్రామ పంచాయతీలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉండేలా ప్రయత్నిస్తామన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో డాక్టర్లు సిబ్బంది పేషంట్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ట్రీట్మెంట్ చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు రిఫర్ చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి స్థానిక నాయకులు తీసుకురాగా వెంటనే యాదాద్రి జిల్లా డిసిహెచ్ఎస్ చిన్నానాయక్ కు ఫోన్ చేసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చిన ఏ ఒక్క పేషంటును కూడా ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయొద్దన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరతకు సంబంధించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా వైద్యం విషయంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ వైద్యాధికారులు కలిసి టీం వర్క్ గా పని చేయాలని, మీకు మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత నాదని, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు నాణ్యమైన వైద్యాన్ని అందించి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే బాధ్యత మీదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా డిఎంహెచ్ఓ మనోహర్, నల్గొండ డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, దేవరకొండ ఇన్చార్జి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కళ్యాణ చక్రవర్తి, చౌటుప్పల్ డిప్యూటీ డిఎంహెచ్ వో లక్ష్మీపురం యశోద, వివిధ మండలాల మెడికల్ ఆఫీసర్లు, ఎమ్ ఎల్ హెచ్ పి ఎస్ లు, వివిధ మండలాలకు చెందిన ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళ అభివృద్ధి

- ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా
- ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో
- మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళ అభివృద్ధి
- మండలానికి ఐదు నుండి ఆరు క్లస్టర్ స్కూళ్ల అభివృద్ధికి ప్రణాళికలు
- 285 కోట్ల వ్యయంతో 43 పాఠశాలలు అభివృద్ధి
- 20000 మంది విద్యార్థులకు అత్యాధునిక మౌలిక వసతులతో నాణ్యమైన విద్యను అందించే విధంగా ప్రణాళికలు
- ముందుగా మండలానికి ఒక పాఠశాలను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని అభివృద్ధి
- విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**చౌటుప్పల్, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ బడుల్లో విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, విద్యార్థుల ఎన్రోల్మెంట్, ఒక్కో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, మండలాల వారీగా ఉన్న పాఠశాలలు వాటిలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య, వివిధ పాఠశాలల మధ్య దూరం, ఎక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? తక్కువ విద్యార్థులు ఉన్న స్కూళ్లు ఎన్ని? ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు తగ్గడానికి కారణాలు ఏంటి? అనే ఇత్యాది అంశాల పై నల్గొండ యాదాద్రి జిల్లా విద్యాశాఖ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయం లో శుక్రవారం సమీక్ష సమావేశం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలల పనితీరు, వసతుల పై సుదీర్ఘంగా చర్చించారు.ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి ఎటువంటి మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసుకోవాలనే విషయంపై ఈ సమావేశంలో ప్రణాళికలు రూపొందించారు.

ప్రణాళిక ప్రకారం ప్రతి మండలంలో ఐదు నుండి ఆరు పాఠశాలలను క్లస్టర్ పాఠశాలలుగా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించారు. మునుగోడు మండలంలో 5, చండూరు మండలంలో 5, గట్టుప్పల్ మండలంలో 4, నాంపల్లి మండలంలో 6, చౌటుప్పల్ మండలంలో 12, నారాయణపూర్ మండలంలో 7 స్కూళ్లను కలుపుకొని మొత్తం 43 క్లస్టర్ పాఠశాలలను అత్యాధునిక మౌలిక వసతులతో అభివృద్ధి చేసుకుంటే 20,000 మంది విద్యార్థిని విద్యా ర్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించవచ్చని వీటి అభివృద్ధికి గాను 285 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని ప్రణాళికలు రూపొందించారు.

ప్రస్తుతం నియోజకవర్గ వ్యాప్తంగా 330 పాఠశాలల్లో 9, 900 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ 43 క్లస్టర్ పాఠశాలల ను అభివృద్ధి చేసుకున్నట్లయితే 20వేల మంది విద్యార్థులకు అత్యాధునిక వసతులతో నాణ్యమైన విద్యను అందించవచ్చని పేర్కొన్నారు.. ప్రభుత్వ విద్యను బలోపేతం చేసే దిశగా ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా క్లస్టర్ స్కూళ్ళను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు..

ఈ సమీక్ష సమావేశంలో నల్గొండ డీఈవో బిక్షపతి, యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ, మునుగోడు చండూరు నాంపల్లి గట్టుప్పల్ మర్రిగూడెం నారాయణపురం చౌటుప్పల్ మండలాల ఎంఈఓలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలి : డివైఎఫ్ఐ

**భువనగిరి, 27 జూన్ (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ సమీకృత మార్కెట్ ను వెంటనే ప్రారంభించి వ్యాపారం చేసుకునే వారికి ఉపయోగంలోకి తీసుకురావాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎండి సలీం అన్నారు.

శుక్రవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్న సమీకృత మార్కెట్ను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వ్యాపారస్తుల కోసం గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించడం జరిగింది. ఎన్నికల నోటిఫికేషన్ రాగానే అట్టి నిర్మాణాన్ని పెండింగ్లో పెట్టి పూర్తి చేయలేకపోవడం వల్ల ఉపయోగం లోకి రాలేదు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మీద పనులు నిర్వహించి ఇప్పటివరకు పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేయకుండా దానిని ఉపయోగించి తీసుకురాకుండా జాప్యం చేస్తున్నది. అనేకమంది చిరు వ్యాపారస్తులు రోడ్లమీద, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉన్న ఉపయోగం లేకపోవడం పాలక ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనంగా కనిపిస్తున్నది.

ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో ఇప్పటికే ఇండికేటర్ మార్కెట్లో ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకొచ్చారు భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ను ప్రారంభించడానికి నాయకులకు ఎదురవుతున్న ఇబ్బందులు ఏమిటో అని ప్రశ్నించారు. వెంటనే స్థానిక శాసన సభ్యులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ప్రారంభించి ఉపయోగంలోకి తీసుకురావాలని లేనియెడల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నరేష్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, సయ్యద్ అమన్, తదితరులు పాల్గొన్నారు.




# వెలిమినేడు పాల సంఘం ఎన్నికలలో నూతనంగా ఇద్దరు డైరెక్టర్లను ఎన్నుకున్న పాలకవర్గ సభ్యులు

**చిట్యాల రూరల్,జూన్ 27(వార్తా వేదిక సూర్య):** మధ్యంతరంగా పదవి కోల్పోయిన ఇద్దరు డైరెక్టర్ల స్థానంలో నూతనంగా కొంపల్లి వెంకటేష్ గౌడ్, నోముల కళమ్మ పాలకవర్గ సభ్యులు సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్ లను మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నరసింహ, అద్దెల లింగా రెడ్డి, శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసారు.


ఈ కార్యక్రమంలో PACS చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ,వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి , పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య గారు,మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ, సామిడి మోహన్ రెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తి రెడ్డి,కొంపెల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం,అంతటి నర్సింహ,టేకుల అంజిరెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు పద్మా రెడ్డి,చిర్రగోని శ్రీశైలం, గోలి గణేష్, దేశబోయిన మల్లేష్,బైకాని నాగరాజు, చింతకింది వెంకటేష్, కూరాకుల సురేష్,పాల సంఘం డైరెక్టర్లు ఏనుగు మల్లారెడ్డి,దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,మేడగోని అంజయ్య, ఏనుగు చంద్రకళ, ఉంగరాల పటేల్,గడ్డం సూర్యప్రకాష్ రెడ్డి లతో పాటు కర్నాటి మల్లారెడ్డి, కర్నాటి అంజిరెడ్డి, నాతి స్వామి, ఖాజాపాషా, మంకాల నరేందర్,నోముల రాంకుమార్,పబ్బు గిరి,ముడుపు యాదిరెడ్డి, అంశాల శ్రవణ్,అరూరి పాండు, మంకాల శ్రీను, చీమల సతీష్, టేకుల బన్నీష్వర్, ఏర్పుల రాంనర్సింహ్మ, తదితరులు పాల్గొన్నారు.




## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవములో పాల్గొని ఆశీర్వదించిన టిపిసిసి సభ్యులు డా.దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ,27జూన్(వార్త వేదిక సూర్య):** కొండమల్లేపల్లి మండలం, చింతకుంట్ల గ్రామానికి చెందిన ఏదుల్ల సాయేలు గారి కుమార్తె కుమారుడు సాక్షిక&వర్షిత్ పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి న టీపీసీసీ సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో ముత్యాలు, బుచ్చయ్య, వినోద్, మురళి, పంది నాగేష్, ఏదుల్ల శంకర్, ఏదుల్ల పెద్దులు, ఎద్దుల లక్ష్మయ్య, ఏదుల్ల రమేష్, నల్ల ఆదం, పంది రామస్వామి, ఎద్దుల శ్రీను,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# నెత్తుటి మరకలతో గర్జిస్తున్న సివంగిలా రష్మిక

'యానిమల్', 'పుష్ప-2', 'ఛావా' వంటి వరుస పాన్ ఇండియా విజయాలతో ఫుల్ జోష్ లో ఉంది రష్మిక మందన్న. 'సికందర్' షాక్ ఇచ్చినప్పటికీ.. రీసెంట్ గా విడుదలైన 'కుబేర'తో మళ్ళీ కమ్ బ్యాక్ ఇచ్చింది. ఇక ఇప్పుడు ఓ ఫిమేల్ ఓరియెంటెడ్ ఫిల్మ్ ప్రకటించింది. అది కూడా పాన్ ఇండియా మూవీ కావడం విశేషం. అన్ ఫార్ములా ఫిలిమ్స్ బ్యానర్ లో రష్మిక చేస్తున్న మూవీ ప్రకటన నిన్న వచ్చింది. తాజాగా ఈ చిత్ర టైటిల్ ని, ఫస్ట్ లుక్ ని రివీల్ చేశారు. ఈ సినిమాకి 'మైసా' అనే పవర్ ఫుల్ టైటిల్ ను పెట్టారు. ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా అంతే పవర్ ఫుల్‌గా ఉంది. చేతిలో ఆయుధం పట్టి, నెత్తుటి మరకలతో గర్జిస్తున్న సివంగిలా రష్మిక కనిపిస్తోంది. అనుష్క తర్వాత ఈ జనరేషన్ లో ఇంతటి పవర్ ఫుల్ ఫిమేల్ ఓరియెంటెడ్ ఫిల్మ్ చేసిన హీరోయిన్స్ తక్కువనే చెప్పాలి. ఆ లోటుని రష్మిక తీర్చేలా ఉంది. ఈ సినిమా హిట్ అయితే రష్మిక స్టార్డం మరోస్థాయికి వెళ్తుంది అనడంలో సందేహం లేదు. 'మైసా' ఫస్ట్ లుక్ లో నెవర్ బిఫోర్ లుక్ లో కనిపించి సర్ ప్రైజ్ చేసిన రష్మిక.. సినిమాతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో చూడాలి.



# సూర్య డైరెక్షన్‌లో 'కిల్లర్'

పదేళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకునిగా రీఎంట్రీ ఇవ్వడానికి సిద్ధమయ్యారు ఎస్.జె. సూర్య. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా మూవీ 'కిల్లర్'.

ఈ చిత్రంలో ఎస్.జె.సూర్య హీరోగా నటిస్తుండటమే కాకుండా.. కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ గోకులం మూవీస్, ఎస్.జె. సూర్య సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి సహ నిర్మాతలు వి.సి. ప్రవీణ్, బైజు గోపాలన్. 'వాలి', 'ఖుషీ', 'న్యూ' వంటి హిట్ చిత్రాలకు దర్శకత్వం వహించిన ఎస్.జె. సూర్య..ఈ సినిమాకు భారీ తారాగణాన్ని తీసుకొస్తున్నారు.

భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం ఐదు భాషలలో పాన్ ఇండియా వైడ్ గా విడుదల కానుంది. "కిల్లర్ ద్వారా దేశవ్యాప్తంగా ప్రేక్షకుల్ని ఆకట్టుకునే స్థాయి సినిమా ఇవ్వాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం.

## "ఉప్పు కప్పురంబు"

# మ్యూజిక్ ఆల్బమ్


భారతదేశంలో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అయిన ప్రైమ్ వీడియో, తాజా తెలుగు ఒరిజినల్ సినిమా "ఉప్పు కప్పురంబు" ఈ సినిమాలో మ్యూజిక్ ఆల్బమ్‌ను ఈరోజు విడుదల చేసింది. బిలీవ్ ఇండియా లేబుల్ ద్వారా విడుదలైన ఈ ఆల్బమ్‌లో మూడు ప్రత్యేకమైన పాటలు ఉన్నాయి. ఈ పాటలు చిత్రంలో చూపించే చిన్న పట్టణ జీవితం, హాస్యం, భావోద్వేగాలు అన్నింటినీ మనస్సుకు హత్తుకునేలా పాడబడ్డాయి. సంగీతాన్ని స్వీకార్ అగస్తి అందించగా, పాటల రాతలు రవికృష్ణ విస్సాప్రగడ, ఎస్. అత్తావుర్ రహీం మరియు రఘురాం ద్రోణావజ్జల చేశారు. ఈ పాటలు పాడిన సీన్ రోల్డన్, అనురాగ్ కులకర్ణి ఆంటోని దాసన్, వీళ్ళ గానంతో పాటలు ఇంకా హృద్యంగా మారాయి.ఒకవైపు నోమిలాలా అనే పాట ఉత్సవాన్ని పాడుతుంటే, మరోవైపు యాడున్నావో అనే పాట ఒక తల్లి & బిడ్డ మధ్య దూరాన్ని హృదయాన్ని తాకేలా చూపుతుంది.




# డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని బాధ్యతగా తీసుకుంటా

## - విజయ్ దేవరకొండ

డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని బాధ్యతగా తీసుకుంటానని అన్నారు హీరో విజయ్ దేవరకొండ. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హీరో రామ్ చరణ్‌తో పాటు విజయ్ దేవరకొండ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ - నేను నాదైన ప్రపంచంలో బతుకుతుంటా. బయట ఏం జరుగుతుందో పెద్దగా తెలియదు. విశాఖలో నేను షూటింగ్ చేస్తున్నప్పుడు ఒక పోలీస్ అధికారి డ్రగ్స్ కు వ్యతిరేకంగా బైట్ ఇవ్వమని చెప్పారు. ఆ క్యాంపెయిన్ లో పాల్గొన్నాను. ఆ తర్వాత డ్రగ్స్ కు వ్యతిరేకంగా ఇంటర్నేషనల్ డే ఉందని తెలిసి ఆశ్చర్యపోయా. కొందరు పోలీస్ అధికారులను అడిగితే వివరాలు చెప్పారు. ఆ వివరాలు తెలుసుకున్న ఈ వ్యసనం గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలి అనిపించింది. అందుకే డ్రగ్స్ వ్యతిరేక ప్రచారాన్ని ఒక బాధ్యతగా తీసుకుంటున్నా. ఒక దేశాన్ని నాశనం చేయాలంటే యుద్ధం చేయాల్సిన అవసరం లేదు. అక్కడి యువతకు మత్తు పదార్థాలు అలవాటు చేస్తే చాలు. మన దేశంలో యువశక్తి ఎక్కువ. అందుకే కొన్ని దేశాలు మన యువతకు మత్తుపదార్థాలు అలవాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నాయి.




# సోషియోఫాంటసీగా "దీర్ఘాయుష్మాన్ భవ"

ఇప్పటివరకు వచ్చిన ప్రేమకథా చిత్రాలకు భిన్నంగా సోషియో ఫాంటసీ ప్రేమకథతో సినిమాగా "దీర్ఘాయుష్మాన్ భవ" చిత్రాన్ని తెరకెక్కించారు. కార్తీక్‌రాజు, మిస్తి చక్రవర్తి హీరో హీరోయిన్లు. ఎం.పూర్ణానంద్ దర్శకత్వం వహించారు. త్రిపుర క్రియేషన్స్ పతాకంపై వంకాయలపాటి మురళీకృష్ణ నిర్మించారు. సెన్సార్ కార్యక్రమాలను సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని జులై 11న విడుదల చేయబోతున్నట్లు నిర్మాత వంకాయలపాటి మురళీకృష్ణ తెలిపారు. చక్కటి ఫ్యామిలీ కథాశంతో రెండున్నర గంటలపాటు ప్రేక్షకులను అలరింపజేసే వినోదంతో ఈ చిత్రాన్ని మలచడం జరిగిందని ఆయన చెప్పారు. సోషియో ఫాంటసీ కావడంతో గ్రాఫిక్స్ కు ప్రాధాన్యం ఇచ్చాం. ఏ పాటకు ఆ పాట ఆహ్లాదభరితంగా ఉంటుందని అన్నారు. యూత్‌తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించామని చెప్పారు. దర్శకుడు ఎం.పూర్ణానంద్ మాట్లాడుతూ, "ఈ చిత్రంలోని పాత్రలలో ఎవరికి వారు పోటీపడి నటించారు. జబర్దస్త్ ఆర్టిస్టుల కామెడీ ఆద్యంతం నవ్వుల పూలు పూయిస్తుంది. హీరో, హీరోయిన్లు తమ పాత్రలలో ఒదిగిపోయారు. సీనియర్ నటి ఆమని నటన ఓ హైలైట్. మొత్తం మీద ఓ మంచి చిత్రాన్ని చూసిన అనుభూతి ప్రేక్షకుడికి కలుగుతుంది.



# మృణాల్ జాక్‌పాట్

సీతారామం, హాయ్ నాన్న హిట్లతో టాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఏర్పరచుకున్న మృణాల్ ఠాకూర్ 3వ సినిమా ది ఫ్యామిలీ స్టార్ ఫ్లాప్ అవ్వడంతో ఛాన్స్ లు రాలేదు. ఎలాగో అడివి శేష్ నటిస్తున్న డెకాయిట్ లో శృతి హాసన్ ఎగ్జిట్ అవ్వగా ఆ అవకాశాన్ని అందుకుంది మృణాల్ ఠాకూర్. ఏ హీరోయిన్ కి అయినా ఫ్లాపులు వస్తున్నాయి కాబట్టి అవకాశాలు రావు కానీ తెలుగులో 3 సినిమాలు చేస్తే రెండు సూపర్ హిట్లు కొట్టినా కూడా మృణాల్ కి మళ్లీ అవకాశాలు రావట్లేదు. దీని వెనుక రీజన్స్ ఏమై ఉండొచ్చన్న విధంగా ఆమె ఫ్యాన్స్ ఆలోచిస్తున్నారు. మృణాల్ ఠాకూర్ కి కచ్చితంగా మరో మంచి జాక్ పాట్ సినిమా కావాల్సిందే. అప్పుడుకానీ అమ్మడి టాలెంట్ ఏంటన్నది అర్థం కాదని అంటున్నారు. విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా మృణాల్ ఠాకూర్ పాత్ర వరకు ఆకట్టుకుంది. తన పాత్రకు పూర్తి స్థాయిలో న్యాయం చేసింది మృణాల్ థాకూర్. సో ఆమెను నమ్మి అవకాశాలు ఇచ్చినా తప్పులేదు. ఎటొచ్చి కథల ఎంపికలోనే మృణాల్ కాస్త తడబాటు పడుతుందని అర్థమవుతుంది. తెలుగులో డెకాయిట్ తప్ప మరో సినిమా లేదు. ఆ సినిమా హిట్ పడితేనే మరో ఛాన్స్ వచ్చే పరిస్థితి ఏర్పడింది. డెకాయిట్ తర్వాత తెలుగులో సినిమాలేవైనా డిస్కషన్ లో ఉన్నాయా అంటే లేదన్నట్టుగానే వార్తలు వినిపిస్తున్నాయి. సో మృణాల్ కి తెలుగులో ఆఫర్లు రావాలంటే ఇంకా అమ్మడు తన ప్రభావం చూపించాల్సి ఉంటుంది. ఇక అమ్మడు బాలీవుడ్ లో మాత్రం తన మార్క్ సినిమాలు చేస్తూ వెళ్తుంది. అక్కడ స్టార్ క్రేజ్ కోసం తెగ ప్రయత్నాలు చేస్తున్న మృణాల్ సినిమాలైతే గ్యాప్ లేకుండా చేస్తుంది. టాలీవుడ్ లో మాత్రం మృణాల్ కి ఒక మంచి ఇమేజ్ ఏర్పడింది. అందుకే అమ్మడు ఇక్కడ సినిమాలు చేయాలని ఆసక్తి చూపిస్తుంది. డెకాయిట్ తర్వాత అయినా మృణాల్ కి అవకాశాలు వస్తాయా లేదా అన్నది చూడాలి. సీనియర్ హీరోలైనా సరే చేస్తా అని అంటున్న మృణాల్ ఠాకూర్ ని వాళ్లు కూడా పట్టించుకోకపోవడం ఆశ్చర్యకరంగా ఉంది. తెలుగుతో పాటు తమిళ్ లో కూడా అవకాశాల కోసం చూస్తుంది మృణాల్ ఠాకూర్.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**